RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 14 మార్చ్ 2026 శనివారం | పేజీలు:12 | వెల రూ. 2.00 | సంపుటి:21 | సంచిక:240

## ఆవిష్కరణలు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్:

# మంత్రి శ్రీధర్ బాబు





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు ఫార్మా, డిఫెన్స్, ఏవియేషన్ పరిశ్రమలకు కూడా నగరం కీలక వేదికగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణలకు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్ గా ఎదుగుతోందని చెప్పారు.

బ్రిక్స్ (BRICS) దేశాల్లో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులకు అనువైన వాతావరణం, ఆధునిక సాంకేతికతల ప్రభావంపై అధ్యయనం చేయడానికి విచ్చేసిన జర్మన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసింది. 'గ్లోబల్ బ్రిడ్జెస్' (Global Bridges) అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. తెలంగాణలో ఉన్న పారిశ్రామిక అవకాశాలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై మంత్రి వారితో చర్చించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా సవాళ్లను ఎదుర్కొనేందుకు వినూత్న విధానాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తెలిపారు. పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా, నీటి లభ్యతలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వాల మార్పుతో సంబంధం లేకుండా మెరుగైన పారిశ్రామిక విధానాలను కొనసాగిస్తూ పరిశ్రమలకు స్థిరత్వాన్ని కల్పిస్తున్నామని వివరించారు. భౌగోళికంగా భారతదేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ ఏడాది పొడవునా ఆహ్లాదకర వాతావరణం, విభిన్న సంస్కృతుల సమ్మేళనంతో కూడిన కాస్మోపాలిటన్ జీవనశైలితో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే వారికి 'సొంత ఊరు' అనే భావన కలిగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. నగరం దక్షిణ భాగంలో ప్రతిష్ఠాత్మక 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టు వేగంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగా ఏర్పాటవుతున్న ఏఐ సిటీ, నెట్ జీరో సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు. తెలంగాణలో అపారమైన మానవ వనరులు, టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటంతో పరిశ్రమలకు నిపుణులకొరతతలెత్తేసమస్యేఉండదని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వృత్తి నిపుణులతో పాటు కొత్తగా ఇంజనీరింగ్ పూర్తి చేసిన యువతను ప్రపంచ స్థాయి సవాళ్లకు సిద్ధం చేయడానికి ప్రభుత్వం స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్ కార్యక్రమాల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నట్టు చెప్పారు. సెమీ కండక్టర్ రంగం తెలంగాణలో వేగంగా విస్తరిస్తోందని, చిప్స్ డిజైన్, తయారీ రంగాల్లో తైవాన్, కొరియా సంస్థలు ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయని వివరించారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు దిగ్గజ కంపెనీలు ముందుకొస్తున్నాయని తెలిపారు. జర్మనీ సాంకేతికత తోడైతే ఇంజనీరింగ్ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకెళ్తుందని శ్రీధర్ బాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

ఈ సమావేశంలో జర్మన్ ప్రతినిధి బృందం సభ్యులు డా. స్టెఫాన్ ట్రేగర్, డా. క్రిస్టియన్ అల్టెన్ హోఫెన్, ఫ్రాంక్ బీర్ హోస్ట్, అలెగ్జాండర్ వాన్ క్రామ్, మాల్టె హెుహ్ ఫీల్డ్, ఫిలిప్ మేయర్ హోఫర్, మ్యాక్స్ మిల్లన్ వ్యాన్ లెయర్ తదిరులు పాల్గొన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి కూడా హాజరయ్యారు.

## మూసీ పునరుజ్జీవనంపై ఎంఆర్డీసీఎల్ ప్రజెంటేషన్



హైదరాబాద్ నగర అభివృద్ధికి అత్యంత కీలకమైన మూసీ నది పునరుజ్జీవనం, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్మెంట్ తొలి దశలో చేపట్టనున్న ప్రాజెక్టులపై ఎంఆర్డీసీఎల్ (MRDCL) అధికారులు సమగ్ర ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

సమావేశానికి పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, మేధావులు, పర్యావరణ నిపుణులు, అర్బన్ ప్లానర్లు, ఆర్కిటెక్టులు, వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా మూసీ నది పునరుజ్జీవనం, రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదిత ప్రణాళికలను ప్రభుత్వం ఆవిష్కరించింది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు లక్ష్యాలు, అమలు విధానం, చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు వివరించారు.

మూసీ నది శుద్ధీకరణ, నగరానికి స్వచ్ఛమైన నీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణ, నది తీరాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన ఆధునిక మౌలిక వసతుల ఏర్పాటు వంటి అంశాలను ఈ ప్రాజెక్టులో భాగంగా అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో తొలి దశలో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమావేశంలో వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా మూసీ నది పరిసర ప్రాంతాల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

## అన్నదాతకు భరోసాగా కూటమి ప్రభుత్వం

**46.85 లక్షల రైతుల ఖాతాల్లోకి రూ.2,670 కోట్ల జమ**

**ఒక్కో రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందించి అండగా నిలిచాం**

**వ్యవసాయానికి అండగా త్వరలో ఏఐ అగ్రానమిస్ట్ సేవలు**

**గత పాలకులు తప్పులు చేసి గ్యాగ్ ఆర్డర్లు తెచ్చుకోవటం సిగ్గుచేటు**

**పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ మూడోవిడత నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



గన్నవరం, మార్చి 13: రాష్ట్రంలోని రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఏడాదిలో ప్రతి రైతుకు రూ.20 వేల ఆర్థిక సాయం అందించిన ఏకైక ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం సూరంపల్లిలో జరిగిన 'పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ' మూడో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గౌహతీ నుంచి ప్రధాని మోదీ ప్రసంగాన్ని రైతులతో కలిసి వర్చువల్ గా వీక్షించారు. ప్రధానమంత్రితో కలిసి సీఎం రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతులకు రూ.2,670 కోట్లను నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా రైతులకు అండగా నిలుస్తున్నాం. కేంద్రం ఇచ్చే రూ. 6 వేలకు తోడు, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి మొత్తం రూ.20 వేలు ఈ ఏడాది రైతులకు అందించాం. గత ప్రభుత్వం కేవలం రూ.7,500 ఇచ్చి చేతులు దులుపుకుంటే, మేము ఆ మొత్తాన్ని రెట్టింపు కంటే ఎక్కువ చేసి ఇస్తున్నాం. ఈ ఒక్క విడతలోనే రాష్ట్ర వాటాగా రూ. 1,874 కోట్లు విడుదల చేశాం." మొత్తం మూడు విడతల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.8,985 కోట్లు జమ చేశాం. వచ్చే వారం రోజుల్లో ప్రతీ రైతు ఇంటికీ ప్రజాప్రతిధులు వచ్చి మీ యోగక్షేమాల్ని అడిగి తెలుసుకుంటారు. ప్రస్తుతం యుద్ధ ప్రభావం వల్ల అరటి, గుడ్లు లాంటి వ్యవసాయ, పౌల్ట్రీ ఉత్పత్తులకు ఇబ్బంది ఏర్పడుతోందని.. ప్రత్యామ్నాయ మార్కెట్ల లను పరిశీలిస్తున్నామని అని ముఖ్యమంత్రి అన్నారు.

# అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

**అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటిశ్రీనివాసరెడ్డి**









**ఇల్లందు ప్రతినిధి మార్చి 13 (ప్రజాబలం)** కామేపల్లి మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమశీ మరియు బీటీ రోడ్డు ప్రారంభోత్సవాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమాల లాంటి పలు అభివృద్ధి కార్యక్రమాలలో శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రధాన అనుచరుడు,మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో పండితాపురం పశువుల సంత నుండి మధ్యాహ్నం 12 గంటలకు భారీ బైక్ ర్యాలీ జరిగింది. మొదట మల్లిబాబు యాదవ్ ఇంటిలో ఏర్పాటుచేసిన తేనేటీ విందు కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రాం రెడ్డి చరణ్ రెడ్డి, షేక్ పతే మహమ్మద్ ధనియాకుల హనుమంతరావు,గింజల నర్సిరెడ్డితో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఇందిరమ్మ రాజ్యంలో పేదలను గుర్తించి వారి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాన్ని చూసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, ప్రతి పేదవాడికి పథకాలు అందేటంతవరకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటానని, ఇచ్చిన మాట తప్పుకోవడం జరగదని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ అనురాధ, రాశీ రెడ్డి జగన్నాథ్ రెడ్డి ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, ధరావత్ లాలు నాయక్, ఎస్.కె రబ్బానీ పాషా గుజ్జర్లపూడి రాంబాబు తోటకూరి శివయ్య, విట్టా శీను, చింటూ, పరిమిశెట్టి సాంబయ్య గుగులోతు రవి జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకల లక్ష్మీనారాయణ, పాటిబండ్ల ప్రసాద్ బాదావత్ నాగరాజు చల్ల మల్లయ్య బండి ఎల్లయ్య, బండి ఉపేందర్ దేరంగుల తిరపయ్య, జన్నారపు లింగయ్య,శీలం పుల్లయ్య దనియాకుల మాధవరావు మొగిలి శ్రీను, అయితన బోయిన విట్టల్ రావు, ఇమ్మడి రామనాథం గోపిరెడ్డి, ఏపూరి మల్లయ్య బొడ్డు లక్ష్మీనారాయణ, కోలా వెంకటేశ్వర్లు రాందాస్, గబ్రు నాయక్, కొమ్మినేని శ్రీనివాసరావు, మద్దినేని రమేష్ బాబు మంద నాగేశ్వరరావు, నల్లమోతు లక్ష్మయ్య అధికారులు సర్పంచులు అనధికారులు మాజీ ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

ప్రజాబలం

14 మార్చ్ 2026 శనివారం

# స్మార్ట్‌ఫోన్‌కు బానిసవుతున్న బాల్యం!

చందమామ రావే, జాబిల్లి రావే అని చంద్రుడిని చూపిస్తూ బిడ్డకు గోరుముద్దలు తినిపించే దృశ్యాలు ఆధునిక సమాజంలో అరుదైపోయాయి. ఇప్పుడు మారాం చేసే బిడ్డల చేతికి ఫోన్ ఇచ్చి అన్నం తినిపించే డిజిటల్ బుజ్జగింపుల రోజుల్లో ఉన్నాం మనం. అమ్మ పొత్తిళ్లలోనే పిల్లలకు మొబైల్ ఫోన్ అలవాటైపోతున్నది. వయసొచ్చేసరికి ఈ అలవాటు కాస్తా వ్యసనంగా మారిపోతున్నది. అప్పుడప్పుడే అల్లరి మొదలుపెడుతున్న యవ్వనాన్ని అరచేతిలోని సోషల్ మీడియా సేద తీరుస్తున్నది. దురదృష్టవశాత్తూ ఇంకోమెట్టు దాటి హింసా ప్రవృత్తికి హేతువవుతున్నది. 'నేటి బాలలే రేపటి పౌరులు' అన్న నానుడి కాస్తా మారి, 'నెట్' బాలలే రేపటి నేరస్థులు అనే నిజాన్ని సోషల్ మీడియా ఆవిష్కరిస్తోంది.ప్రపంచవ్యాప్తంగా స్క్రీన్ వినియోగం గత పదేళ్లలో భారీగా పెరిగింది. ఒక సాధారణ వ్యక్తి రోజుకు సగటున 6 గంటల 40 నిమిషాలు స్క్రీన్ ముందు గడుపుతున్నాడు. టీనేజర్లు రోజుకు 7 గంటల 20 నిమిషాలకంటే ఎక్కువ స్క్రీన్ టైమ్ కలిగి ఉన్నారు. 85శాతం టీనేజర్లు తమకు ఫోన్ లేదా సోషల్ మీడియా అడిక్షన్ ఉందని ఒప్పుకున్నారు. 8--12 సంవత్సరాల పిల్లలు రోజుకు సగటున 4 గంటలు స్క్రీన్ ముందు గడుపుతున్నారు. స్క్రీన్ ఎక్కువగా వాడే టీనేజర్లలో 30శాతం వరకు డిప్రెషన్ ప్రమాదం పెరుగుతోంది.పిల్లలు సోషల్ మీడియాకు ఎందుకు అడిక్ట్ అవుతున్నారు?' అనే ప్రశ్నకు సైకాలజిస్టులు మూడు ప్రధాన కారణాలు చెబుతున్నారు-- 1) డోపమిన్ ఎఫెక్ట్: సోషల్ మీడియా ద్వారా వచ్చే ప్రతి నోటిఫికేషన్ మన మెదడులో డోపమిన్ అనే ఆనందకారకమైన హార్మోన్‌ను విడుదల చేస్తుంది. లైక్‌లు, కామెంట్లు, షేర్లు వంటివి డిజిటల్ ఉత్ప్రేరకాలుగా మారి, పిల్లలను మళ్లీ మళ్లీ ఫోన్ చూసేలా చేస్తాయి. 2) ఆల్గోరిథమ్ ప్రభావం: యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, టిక్ టాక్, ఫేస్‌బుక్ వంటి ప్లాట్‌ఫామ్స్‌లో అపరిమిత స్క్రోలింగ్ ఉంటుంది. ఒక వీడియో ముగిసిన వెంటనే ఇంకొకటి వస్తుంది. దాంతో పిల్లలు సమయం మర్చిపోతారు. నిద్రాహారాలు మాని, గంటల తరబడి అందులోనే కాలం గడిపేస్తున్నారు. 3) సామాజిక ఒత్తిడి: "నా ఫ్రెండ్స్ అందరూ సోషల్ మీడియాలో ఉన్నారు... నేను కూడా నేర్చుకోకపోతే చులకన అయిపోతాను" అనే భావన పిల్లలలో పెరిగిపోతున్నది. దీన్నే 'ఖీమ్గుతీ శీట వీఊంంఊఅస్త్ర రాబ్' (ఖీూమీూ) అంటున్నారు.పిల్లలలో సోషల్ మీడియా ప్రభావంపై జరిగిన వైద్య పరిశోధనలు కొన్ని ప్రమాదాలను గమనించాయి. యాంగ్జైటీ (ఆందోళన), డిప్రెషన్ (కుంగుబాటు), స్వీయ గౌరవం తక్కువగా ఉండటం, సమాజానికి దూరంగా ఉండడం వంటి మానసిక సమస్యలతోపాటు, నిద్రలేమి, కంటి సమస్యలు, మెడ నొప్పి, చురుకుదనం తగ్గడం వంటి శారీరక సమస్యలకు లోనవుతున్నారు. మరికొన్ని అధ్యయనాల్లో-- సోషల్ మీడియా వాడకంతోపాటు సైబర్ బులీయింగ్ అవకాశం కూడా పెరుగుతోందని గుర్తించారు.ఈ నేపథ్యంలో ప్రపంచ దేశాలు పలు చర్యలు తీసుకుంటూ, కొన్ని నియంత్రణలు తీసుకువస్తున్నాయి. ప్రపంచంలోనే ఆస్ట్రేలియా మొదటిసారిగా 16 ఏళ్ళ లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధాన్ని అమలు చేసింది. ఈ చట్టం ప్రకారం, సోషల్ మీడియా కంపెనీలు పిల్లల అకౌంట్లను బ్లాక్ చేయాలి, లేదంటే భారీ జరిమానాలు ఉంటాయి. ఫ్రాన్స్‌లో-- 15 ఏళ్ళలోపు పిల్లలు సోషల్ మీడియా అకౌంట్ ఓపెన్ చేయాలంటే తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి. నెదర్లాండ్స్ ప్రభుత్వం 15 ఏళ్ళ లోపు పిల్లలు సోషల్ మీడియా వాడకూడదని సిఫార్సు చేసింది. ఇండోనేసియాలో ఈ ఏడాది నుంచి 16 ఏళ్ళ లోపు పిల్లలకు సోషల్ మీడియా యాక్సెస్ పరిమితం చేసే నిబంధనలు అమల్లోకి వస్తున్నాయి.ప్రపంచంలో రెండో అతిపెద్ద ఇంటర్నెట్ మార్కెట్ మనది. కొన్ని ముఖ్యమైన గణాంకాల ప్రకారం, మన దేశంలో 35 కోట్లకు పైగా సోషల్ మీడియా యూజర్స్ ఉన్నారు. 9--17 సంవత్సరాల పిల్లల్లో 60శాతం మంది రోజుకు మూడు గంటలకంటే ఎక్కువ సమయం సోషల్ మీడియా లేదా గేమింగ్‌లో గడుపుతున్నారు. ఒక కొత్త ట్రెండ్ ఏమిటంటే... ఇన్‌స్టాగ్రామ్‌లో 16 సంవత్సరాల లోపు పిల్లలు 83,000 మందికి పైగా ఇన్‌ఫ్లూయెన్సర్ అకౌంట్లు నిర్వహిస్తున్నారు.మన దేశంలో కొన్ని రాష్ట్రాలు ఇప్పుడిప్పుడే ఈ అంశంపై చర్యలు తీసుకుంటున్నాయి. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం 16 ఏళ్ళ లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించింది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మొన్ననే అసెంబ్లీలో పిల్లల సోషల్ మీడియా వినియోగ నియంత్రణ చట్టాన్ని ప్రకటించారు. పదమూడేళ్ళ వయసు పిల్లలకు ఆ చట్టాన్ని వర్తింపజేస్తామని, పదహారేళ్ల పరిమితిని పరిశీలిస్తున్నామని చంద్రబాబు చెప్పారు. ఇక్కడ ఒక కీలక అంశాన్ని గమనించాలి: ఇప్పుడు భారతదేశాన్ని 'యంగ్ ఇండియా' అని గర్వంగా చెప్పుకుంటున్నాం. కానీ మరో పాతిక ముప్పయ్యేళ్ల తరువాత దేశంలో వృద్ధుల సంఖ్యే ఎక్కువవుతుంది. అందుకే చంద్రబాబు ఎక్కువమంది పిల్లల్ని కనమని ప్రజల్ని ప్రోత్సహిస్తున్నారు. అయితే రాబోయే తరం నేరప్రవృత్తిలేని, నైతిక విలువలు కలిగిన తరం కావాలంటే నేటి పిల్లల్ని సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలి. బహుశా చంద్రబాబు ఈ కీలక అంశాన్ని దృష్టిలో ఉంచుకొనే సోషల్ మీడియా నియంత్రణ చట్టం గురించి ఆలోచించి ఉండొచ్చు.కానీ సోషల్ మీడియాను నియంత్రించడం సాధ్యమేనా? దీనికి చాలా సాంకేతిక సమస్యలున్నాయి. ఫేక్ అకౌంట్స్, వీపీఎన్, వయస్సు తప్పుగా నమోదు చేయటం వంటి టెక్నికల్ సమస్యలు ఈ చట్టాల అమలును కష్టతరం చేయవచ్చు. ఇవేగాక, తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం, చిన్న వయసులోనే ఫోన్ అందుబాటులో ఉండటం, డిజిటల్ అవగాహన లోపం వంటి సమస్యలూ ఉన్నాయి. సోషల్ మీడియా సమస్యకు చట్టాలు మాత్రమే సరిపోవని నిపుణులు అంటున్నారు. డిజిటల్ అక్షరాస్యతను ఉద్యమ స్ఫూర్తిగా పెంపొందించాల్సిన అవసరం ఉంది.

# గ్యాస్ కొరత పై ఆందోళన వద్దు: మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి





**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి13:**రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థలకు,వృద్దాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి, గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.

అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ యాసంగి ధాన్యం సేకరణ కు గన్నీలు,ధాన్యం నిల్వలకు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలలో వరి సాగు పెరిగిందని, పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు.

అనంతరం మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి కలిసి డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లయ్ మానిటరింగ్ కమిటీ అధికారులతో సమీక్షిస్తూ బాట్లింగ్ ప్లాంట్ల వద్ద, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద, ఎల్పిజి సరఫరా వాహనాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలిని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎవరైనా వినియోగదారులు ఎల్పిజి సిలిండర్స్ ను బ్లాక్ మార్కెట్ లకు తరలించిన యెడల కట్టినమైన చర్యలు ఉంటాయని అన్నారు. జిల్లా లో 52 డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ద్వారా గ్యాస్ సిలిండర్ పంపిణీ జరుగుతుందని వాటి డెలివరి లో ఏవైనా ఆటంకాలు ఎదురైనపుడు జిల్లా లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్లైన్ నం: 040-29700820 ను సంప్రదించగలరు.

గృహ సంబందిత అవసరాలకు సరఫరా చేసే ఎల్పిజి సిలిండర్లను ప్రతిరోజు ఆర్డిఒలు, తహశీలాదార్లు, అసిస్టెంట్ సివిల్ సప్లయ్ అధికారులు పర్యవేక్షించాలన్నారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దని, వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని గృహ వినియోగానికి, ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్దాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డియమ్ సివిల్ సప్లయ్ సుగుణ బాయి , జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, జిల్లా హార్టీకల్చర్ అధికారి శ్రీధర్, ఎల్పిజి జిల్లా కొ- ఆర్డినేటర్, ఎల్పిజి సేల్స్ ఆఫీసర్ సంబందిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళన పేరిట పేదల ఇండ్లు కూలిస్తే సహించేది లేదు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు హెచ్చరిక



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్ మార్చ్ 13 ;మూసీ ప్రక్షాళన పేరిట పేదల ఇండ్లు కూలిస్తే సహించేది లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు హెచ్చరించారు. మూసీ ప్రాజెక్ట్‌పై తమ పార్టీకి వ్యతిరేకత లేదనీ, అయితే పేదల ఇళ్లు కూల్చడాన్ని వ్యతిరేకిస్తాం అని ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. మూసీపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ పట్ల తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు. మూసీ నది పునరుజ్జీవనం గానీ, మూసీ ప్రాజెక్టును గానీ తమ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకించలేదన్నారు.మూసీ నది హైదరాబాద్ నగరం నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని, అందులో స్వచ్ఛమైన నీరు ప్రవహించాలని, ఆ నీరు రైతులకు సాగునీటిగా ఉపయోగపడాలని తమ పార్టీ కోరుకుంటోందని తెలిపారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ నాయకులు పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు తమ పార్టీ రకరకాల వ్యాఖ్యలు విమర్శలు చేస్తున్నారని ఆయన తెలిపారు. మూసీ నది తప్పకుండా పునరుజ్జీవనం కావాలని ఇప్పటికీ చెబుతున్నామని, కానీ 'గాంధీ సరోవర్' పేరుతో అక్కడ నివసిస్తున్న పేద, మధ్యతరగతి కుటుంబాల ఇళ్లను కూల్చడం భావ్యం కాదన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించిన ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదని, ఆ ఇళ్లను కూల్చకుండా కూడా మూసీని శుద్ధి చేయవచ్చని ఆయన తెలిపారు. సబర్మతి నదిని ఉదాహరణగా చెబుతూ మాట్లాడేవారు అసలు అక్కడ ప్రాజెక్టు ఎలా జరిగిందో తెలుసుకోవాలని సూచించారు. ఒకప్పుడు సబర్మతి కూడా మూసీలా కాలుష్యంతో, దుర్వాసనతో ఉండేదని గుర్తుచేశారు. నరేంద్ర మోదీ గారు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నర్మదా నది నుంచి నీటిని సబర్మతికి మళ్లించి, నదుల అనుసంధానం చేసి, ముందుగా నది శుభ్రపరిచారని చెప్పారు. గాంధీ సరోవర్ కోసం భూమి అవసరమైతే ప్రాజెక్టును రీ-అలైన్ చేసి ఒక్క ఇల్లు కూడా దెబ్బతినకుండా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. గాంధీ విగ్రహం నిర్మించాలనుకుంటే వెయ్యి అడుగులైనా, రెండువేల అడుగులైనా ఆకాశాన్ని తాకేలా నిర్మించొచ్చని, దానికి తమకు అభ్యంతరం లేదని తెలిపారు. దేశంలో గ్యాస్, ఆయిల్, డీజిల్, పెట్రోల్ దొరకవని ప్రజల్లో భయం సృష్టించడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని అన్నారు. రాహుల్ గాంధీ వంటి కాంగ్రెస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. జైశంకర్, ప్రధాని నరేంద్ర మోదీ సంబంధిత దేశాల నాయకులతో మాట్లాడి, భారతదేశానికి రావాల్సిన చమురు, గ్యాస్ సరఫరాలు హోర్ముజ్ జల సంధి ద్వారా అంతరాయం లేకుండా దేశానికి చేరేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. మన దేశం ఒకే ప్రాంతంపై ఆధారపడదని, దాదాపు 40 శాతం ముడి చమురు ఇతర దేశాల నుంచీ వస్తోందని చెప్పారు. అందువల్ల దేశంలో గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డీజిల్ కొరత ఉండదని రాంచందర్ రావు చెప్పారు.

# అన్నదాతకు భరోసాగా కూటమి ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి



అగ్రిటెక్ - భవిష్యత్ వ్యవసాయం

"నేను రైతు బిడ్డను, వ్యవసాయంపై నాకు పూర్తి అవగాహన ఉంది. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు సాగునీరు అందించి వ్యవసాయాన్ని సుస్థిరం చేశాం. ఇప్పుడు రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి కంకణం కట్టుకున్నాం. గత పాలకుల నిర్లక్ష్యంతో డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయేలా చేశారు. ఇప్పుడు మళ్ళీ రూ.1000 కోట్లతో దానిని నిర్మిస్తున్నాం. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం. వ్యవసాయంలో ఆధునీకరణ తీసుకురావడమే మా లక్ష్యం. డ్రోన్ల ద్వారా విత్తనాలు చల్లడం, డ్రిప్ ఇరిగేషన్ వంటి సాంకేతికతను ప్రోత్సహిస్తున్నాం. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేయబోతున్నాం. ఇది రైతులకు ఆధునిక సాగు పద్ధతుల్లో మెరుగైన సలహాలిస్తుంది. అలాగే ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు చేస్తాం. మేము అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తెచ్చాం. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, 47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ ను రూ. 1.50 కే ఇస్తున్నాం. సంక్షేమ పథకాలైన తల్లికి వందనం, స్త్రీ శక్తి, ఉచిత గ్యాస్ సిలిండర్లను తప్పకుండా అమలు చేస్తున్నాం." అని ముఖ్యమంత్రి అన్నారు.

ధార్మిక సంస్థల పవిత్రతపై రాజీ లేదు

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసి గత పాలకులు ఘోర తప్పిదం చేశారని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. తప్పులు చేసి, పాపాలు చేసి, వాటి గురించి ఎవరూ మాట్లాడకూడదని కోర్టులకు వెళ్లి గ్యాగ్ ఆర్డర్లు తేవడం అలవాటుగా మార్చుకున్నారని ఆక్షేపించారు. వివేకా హత్య విషయంలోనూ ఇలాగే చేశారని .. తప్పు చేసిన వారు ప్రజల ముందు దోషులుగా నిలబడక తప్పదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ బాలశౌరి, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు హాజరయ్యారు.

## పట్లూర్ గ్రామ సర్పంచ్ పరుశురాం ఆధ్వర్యంలో గ్రామసభ




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 13 (ప్రజా బలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పరుశురాం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీపాలకవర్గ ,సర్వసభ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, సమావేశానికి గ్రామ పెద్దలను ఆహ్వానించడం జరిగింది సమావేశంలో సిసి రోడ్ల గురించి అండర్ డ్రైనేజ్ గురించి విద్య వైద్య ఆరోగ్యం గురించి గ్రామ అభివృద్ధి గురించి ఫార్మషన్ రోడ్ల గురించి వాటర్ సప్లై గురించి వాటర్ లీకేజ్ గురించి అంగన్వాడి బిల్డింగ్ గురించి గ్రామపంచాయతీ భవన శీనిర్మాణం గురించి ఇందిరమ్మ ఇళ్ల గురించి ఇలా అన్ని విషయాలను గ్రామ సభలో గ్రామ ప్రజలతో చర్చించడం జరిగింది గ్రామంలో అత్యవసర పరిస్థితుల్లో ఐదు టు పీస్ మోటార్లు కూడా వేయించడం జరిగింది ప్రస్తుతం మోరీలు శుభ్రం చేయించడం అండర్ డ్రైనేజ్ కి ప్లానింగ్ చేయడం ఇలా ఒక్కొక్కటిగా గ్రామంలో ఉన్న ఏ సమస్య అయినా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు గ్రామంలో ఇంకా అవసరమైన మౌలిక సదుపాయాల గురించి అభివృద్ధి గురించి మన ప్రియతమ నాయకులు వికారాబాద్ ఎమ్మెల్యే తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి మన గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను అని గ్రామ సర్పంచ్ పరశురాం , ఉప సర్పంచ్ అఖిల్, పాలకవర్గ సభ్యులు,తెలిపారు గ్రామాభివృద్ధిలో భాగంగా కొన్ని ఫార్మేషన్ రోడ్లు అండర్ డ్రైనేజ్ వేయాలని ప్లాన్ చేయడం జరిగింది. ఈ విషయంలో మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది పట్లూరు గ్రామ అభివృద్ధి లో పెద్దల దృష్టికి సమస్యలు తీసుకెళ్లి తమ వంతు కృషి చేయాలని తెలిపారు సమావేశంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలు మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్, మాజీ ఎంపిటిసి మోరంగపల్లి సురేష్, గ్రామ సెక్రెటరీ గోపాల్, స్థానిక సంస్థల్లో పని చేస్తున్న సిబ్బంది గ్రామ ప్రజలు గ్రామ సభలో పాల్గొన్నట్టు తెలిపారు



## కన్నుల పండుగగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గోవింద మాంబల కళ్యాణ మహోత్సవం

### కళ్యాణంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**ప్రజాబలం ప్రతినిధి వేములాడ మార్చి -13** వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజు పల్లి లో శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమాంబల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. పురోహితుల ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో మొక్కలు చెల్లించుకున్నారు. కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథి గా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని గ్రామ ప్రజలందరికీ ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ సంఘ హనుమవ్వ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సంఘ స్వామి యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ గుడిసె కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అవధూత తిరుపతి స్తంభంపల్లి తిరుపతి, చందనం హనుమాడ్లు, సత్యం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంచలింగాల్ లో పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సన గారి కొండల్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 13 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పంచలింగాల్ గ్రామంలో పవిత్రమైన రంజాన్ ఇఫ్తార్ విందు ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఎస్కేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టరేట్ అవార్డు గ్రహీత సనా గారి కొండల్ రెడ్డి, హిందూ క్రిస్టియన్ ముస్లిం భాయ్ భాయ్ అంటూ ఎంతో అనుకూగా ప్రేమానురాగాలతో అందరినీ ఆప్యాయంగా పలకరించే మంచి మనసున్న మా ఊరి మహారాజు సనా గారి కొండల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సురేష్ యాదవ్ మరియు సహోదరులు అందరూ ఇఫ్తార్ విందులో పాల్గొని ఒకరికి ఒకరు అలైబలైతో సలాం తీసుకొని సంతోషంగా ఇఫ్తార్ విందులో పాల్గొన్నట్టు తెలిపారు ఇఫ్తార్ విందులో మైనార్టీ సహోదరులు గ్రామ పెద్దలు పురపాలకులు యువ నాయకులు యువకులుఇఫ్తార్ విందులో పాల్గొని సంతోషం వ్యక్తపరిచారు

## జెబి కల్చరల్ ఆర్ట్ సొసైటీ "ఉగాది పురస్కారాల- 2026" గోడపత్రిక ,కరపత్ర ఆవిష్కరించిన రాజనాల



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** వరంగల్ మార్చ్ 13 ;ఈనెల 15వ తేదీ ఆదివారం నాడు హనుమకొండలోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో జరిగే జేబీ కల్చర్ వారు ఉగాది పురస్కార కార్యక్రమం గోడపత్రిక, కరపత్రం లను గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలుగా జేపీ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కళాకారులను, వివిధ రంగాల్లో విశిష్ట సేవలను అందిస్తున్న వ్యక్తులను గుర్తించి పురస్కారాలు అందజేస్తూ ప్రోత్సహిస్తున్న సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జడల శివని అభినందించారు. ఆదివారం ఉదయం ప్రారంభమయ్యే వివిధ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఉదయం కవితలు చిత్రలేఖనం వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు, అదే రోజు సాయంత్రం 6:00కి సకల కళల జాతర - 2026, సాంస్కృతిక కార్యక్రమాలు, "ఉగాది పురస్కారాలు" అందజేయనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జడల శివ తెలిపారు. ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా అందరూ పాల్గొనవచ్చునని తెలిపారు. నేడు జరిగిన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో సిరిమల్లె కుమారస్వామి, బొల్లం మధు, సోల విజయ్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలి -- జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు ఏ. సిద్ధార్థ రెడ్డి



**ములుగు జిల్లా ప్రతినిధి ప్రజాబలం దినపత్రిక**తేదీ: 14-03-2026 శనివారం నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు ఏ. సిద్ధార్థ రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 20 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రానికి 20 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 20 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు నియమించబడ్డారని చెప్పారు. అలాగే జిల్లాలో మూడు సి-సెంటర్లు ఉండగా వాటికి ప్రత్యేకంగా సి-సెంటర్ కస్టోడియన్లు నియమించబడ్డారని వివరించారు.

విద్యార్థులు పరీక్షా కేంద్రంలోకి హాల్ టికెట్ మినహా ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రానికి గంట ముందుగా చేరుకొని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు తెలిపారు.జిల్లాలో మొత్తం 3290 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగునీటి వసతి, అవసరమైన వైద్య సౌకర్యం, పరీక్షా గదుల్లో తగినంత వెలుతురు మరియు గాలి ఉండేలా చర్యలు తీసుకోవాలని సెంటర్ సూపరింటెండెంట్లు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు జూమ్ మీటింగ్ ద్వారా సూచనలు ఇచ్చినట్లు తెలిపారు.

విద్యార్థులు పరీక్షకు హాజరయ్యే సమయంలో అవసరంలేని వస్తువులు తీసుకువస్తే, పరీక్షా కేంద్రం బయట ఏర్పాటు చేసిన క్లాక్ రూమ్‌లో భద్రపరచుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ తీసుకురావాలని, ఒకవేళ హాల్ టికెట్ పోయినట్లయితే ఇంటర్నెట్ ద్వారా డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్‌ను కూడా అంగీకరిస్తామని తెలిపారు.పరీక్షల నిర్వహణలో పాల్గొనే సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లయితే నిబంధనల మేరకు చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## రాంపూర్,పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,



**వికారాబాద్ ప్రతినిధి మార్చు 13(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మండలం రాంపూర్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాజు కూతురు పుట్టినరోజు వేడుకకు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతోకలిసి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మర్పల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మధుకర్, మండల వైస్ ప్రెసిడెంట్ డి అశోక్, రమేష్ మిత్ర, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు ప్రముఖ వ్యాపారవేత యువ నాయకుడు నీలి శ్రీకాంత్ బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు బర్త్డే కార్యక్రమంలో పాల్గొని బ్లెస్సింగ్ ఇచ్చినట్టు తెలిపారు



## సిటీలో మరో కేబుల్ బ్రిడ్జి

హైదరాబాద్, మార్చి 13, హైదరాబాద్లో మరో కేబుల్ బ్రిడ్జి నిర్మించనున్నారు. ఇప్పటికే ఉన్న దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి నగరానికి అందాన్ని తీసుకురాగా.. మరొకటి అందుబాటులోకి రానుంది. రెండున్నర కిలోమీటర్ల పొడవు.. 22 మీటర్ల వెడల్పుతో ఈ కొత్త కేబుల్ బ్రిడ్జి నిర్మాణం జరుపుకోనుంది. త్వరలోనే ఆ కేబుల్ బ్రిడ్జికి శంకుస్థాపనలు చేసి.. పనులు మొదలుపెట్టనున్నారు. ఇంతకీ ఆ కొత్త కేబుల్ బ్రిడ్జిని ఎక్కడ నిర్మిస్తున్నారు. దాని సంగతులేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.విశ్వ నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ మహా నగరం.. ఎన్నో అందాలకు అడ్డాగా నిలుస్తోంది. ఆకాశాలను తాకే భవంతులు, ఫ్లైఓవర్లు, అండర్పాస్లు, స్కైవేలు, హైవేలతో భాగ్యనగరం.. శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇక దుర్గం చెరువుపై నిర్మించిన కేబుల్ బ్రిడ్జి .. నగరవాసుల ప్రయాణానికి మాత్రమే కాకుండా సరికొత్త అనుభూతిని కలిగిస్తోంది. ఈ నేపథ్యంలోనే నగరంలో మరో కేబుల్ బ్రిడ్జిని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మీర్ ఆలయం ట్యాంక్ వద్ద కేబుల్ బ్రిడ్జిని కట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. త్వరలోనే ఈ కొత్త కేబుల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేయడానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు.హైదరాబాద్లోని మీర్ ఆలం ట్యాంక్ మీదుగా చింతల్మెంట్ రోడ్డును బెంగళూరు నేషనల్ హైవేకు కలుపే మార్గంలో ఈ కొత్త కేబుల్ బ్రిడ్జిని నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. దాదాపు 2.65 కిలోమీటర్ల పొడవుతో ఈ కేబుల్ బ్రిడ్జి నిర్మించనున్నారు. అదే సమయంలో అది 22.2 మీటర్ల వెడల్పుతో రూ.430 కోట్ల అంచనా వ్యయంతో కట్టనున్నారు. మీర్ ఆలం ట్యాంక్ సమీపంలోని జాతీయ రహదారి 44 బ్రిడ్జి దగ్గర ఈ సరికొత్త కేబుల్ బ్రిడ్జి ప్రారంభం కానుంది. అక్కడి నుంచి మీర్ ఆలయం పార్క్ సమీపంలోని చింతల్మెట్ రోడ్డు వరకు దాన్ని నిర్మించనున్నారు.ఇక ఈ కేబుల్ బ్రిడ్జి ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంప్లు మీర్ మహమూద్ పహాడీ, కింగస్ కాలనీ శాస్త్రిపురం రోడ్డుకు దగ్గర్లో ఉంటాయి. నిజాం కాలంలో ప్రధానిగా పనిచేసిన మీర్ ఆలం బహదూర్ పేరును.. మూసీ నదికి దక్షిణంగా ఉండే మీర్ ఆలం ట్యాంక్కు పెట్టారు. హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు.. ఉస్మాన్ సాగర్, హిమయత్ సాగర్ ఏర్పాటు చేయడానికి ముందు ఈ మీర్ ఆలయం ట్యాంక్ ప్రధాన వనరుగా ఉండేది.ఇక ఈ కొత్త కేబుల్ బ్రిడ్జిని 4 లైన్లుగా నిర్మించనున్నారు. అయితే ఈ కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు చాలాకాలంగా పెండింగ్లో ఉండగా.. ఎట్టకేలకు దానికి ఇప్పుడు మోక్షం లభించింది. ఈ కేబుల్ బ్రిడ్జి రాకతో మీర్ ఆలం ట్యాంక్ ప్రాంతం రూపు రేఖలు మారిపోనున్నాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అదే జరిగితే అక్కడ జీవనోపాధి పెరుగుతుందని భావిస్తున్నారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతోపాటు.. వాహనదారులకు మెరుగైన ప్రయాణం కల్పించడానికి ఇది ఉపయోగపడుతుంది.ఇక ఇప్పటికే మాదాపూర్లోని ఇనార్బిట్ మాల్ సమీపంలో దుర్గం చెరువుపై గత ప్రభుత్వం కేబుల్ బ్రిడ్జిని నిర్మించింది. జూబ్లీహిల్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లో కలుపుతూ నిర్మించిన ఈ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి ప్రయాణ సమయాన్ని భారీగా తగ్గించడమే కాకుండా.. ఒక మంచి టూరిస్ట్ స్పాట్గా కూడా నిలుస్తోంది.

## పార్టీ ఫిరాయింపుల వ్యవహారానికి ముగింపు

తెలంగాణలో సంచలనం సృష్టించిన పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై న్యాయపరమైన ఉత్కంఠకు తెరపడింది. సుప్రీంకోర్టు కేసును క్లోజ్ చేసింది. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదన్నదానిపైనే బీఆర్ఎస్ పిటిషన్ వేసింది. ఇప్పుడు స్పీకర్ నిర్ణయం ప్రకటించేశారు. ఈ కేసులో తక్షణమే ఎవరిపై అనర్హతా వేటు పడకపోయినప్పటికీ, భవిష్యత్తు రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేలా ఒక బలమైన బెంచ్ మార్క్ ఈ పిటిషన్లతో ఏర్పడింది.స్పీకర్లు తమ విచక్షణాధికారం పేరుతో అనర్హతా పిటిషన్లను ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంచే సంస్కృతికి ఈ తీర్పుతో అడ్డుకట్ట పడినట్లయింది. ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో న్యాయస్థానాల జోక్యం ఎంత అవసరమో ఈ పరిణామం స్పష్టం చేస్తోంది. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవడంలో స్పీకర్లు తమకు ఉన్న అధికారాలను అస్త్రంగా చేసుకుని కాలయాపన చేసేవారు. ఫలితంగా ఫిరాయించిన వారు ఐదేళ్ల పదవీకాలాన్ని నిశ్చింతగా పూర్తి చేసుకునే అవకాశం ఉండేది.తాజా పరిణామాల ప్రకారం స్పీకర్ల విచక్షణాధికారం అనేది రాజ్యాంగ బద్ధమైన బాధ్యతే తప్ప, నిర్ణయాన్ని వాయిదా వేసే హక్కు కాదని తేలిపోయింది. సుప్రీంకోర్టు గతంలో నిర్దేశించిన గడువు లోపే ఫిర్యాదులపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ పరిణామం కేవలం ఒక రాష్ట్రానికో లేదా ఒక పార్టీకో పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా ఒక ఉదాహరణగా నిలవనుంది.పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం 10వ షెడ్యూల్ అసలు ఉద్దేశం నెరవేరాలంటే, నిర్ణీత కాలపరిమితిలో తీర్పులు రావడం అనివార్యమని న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ కేసు ముగింపు రాజకీయ నాయకులకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది. కానీ స్పీకర్ నిర్ణయం మాత్రమే.. అనేక రకాల చర్చలకు కారణం అవుతోంది.

# టెక్రియాల్ చెరువు వద్ద నిర్వహిస్తున్న శానిటేషన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి**కామారెడ్డి జిల్లా శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పంచాయితీ, మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న పరిశుభ్రత కార్యక్రమం లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని టెక్రియాల్ చెరువు వద్ద నిర్వహిస్తున్న శానిటేషన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.

అనంతరం సదాశివ నగర్ -- క్రుప్రియల్ హైవే ఇరుపక్కల జరుగుతున్న శానిటేషన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.

టెక్రియాల్ చెరువులో గణేష్, దుర్గాదేవి నిమజ్జనం జరిగిన ప్రదేశాలలో చెరువు పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు చెరువు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, శానిటేషన్ పనులు పూర్తి చేసి, ఈరోజు సాయంత్రం లోపు ఆ ప్రాంతాన్ని సమతలంగా (లెవెల్) చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ప్రజల ఆరోగ్యం , పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చూడాలని ప్రజాప్రతినిధులు పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎజూశీ మురళీ, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, ఎశ్రీజూశీ శ్రీనివాస్, ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి, వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి, కౌన్సిలర్ కొత్తపల్లి లలిత,పంచాయతీ, మున్సిపల్ , శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** కామారెడ్డి జిల్లా శుక్రవారంప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం అడ్లూర్--ఎల్లారెడ్డి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ అధికారుల ద్వారా అడ్లూర్ శివారులో నిర్వహిస్తున్న ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేసి తగు సూచనలు జారీ చేశారు.

ఈ సందర్భంగా అధికారులు నేషనల్ హైవే పైన ఉన్న డాబా హోటళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. హైవే పైన ఉన్న అన్ని డాబా హోటళ్లకు పంచాయతీ కార్యదర్శులు (గ్రాం) నోటీసులు జారీ చేసి, వారికి సంబంధిత లైసెన్సులు ఉన్నాయా లేదా, అలాగే నేషనల్ హైవే అధికారుల అనుమతి తీసుకున్నారా లేదా అనే విషయాలను పరిశీలించాలని ఆదేశించారు.

కలెక్టర్ గారి అప్పీల్:

ప్రయాణికులు , ప్రజలు నేషనల్ హైవే పైన ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాస్టిక్, ఫుడ్ వేస్టేజ్, పేపర్ వేస్టేజ్ వంటి చెత్తను వేయకుండా రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ గవిజ్ఞప్తి చేశారు. ఈ దిశగా గ్రామపంచాయతీలు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

అదేవిధంగా నేషనల్ హైవే పైన ఉన్న డాబా హోటళ్లను పంచాయతీ కార్యదర్శులు (PS), ఎంపీఓ (MPO), ఎంపీడీవో (MPDO)లు సంయుక్తంగా తనిఖీ చేసి, నేషనల్ హైవే అనుమతులు , గ్రామపంచాయతీ అనుమతులు ఉన్నాయా లేదా పరిశీలించాలని ఆదేశించారు. హోటళ్ల నుండి వచ్చే చెత్తను రోడ్డుపై వేస్తే సంబంధిత గ్రామపంచాయతీలు అధిక మొత్తంలో జరిమానాలు విధించాలని కలెక్టర్ ఆదేశించారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం పట్టణంలోని హమాలివాడలో స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి ఆయన పలువురు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు, భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతతో ఇళ్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం కాలనీలో పర్యటించిన ఆయన, పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రతి గల్లీలో పారిశుధ్యం మెరుగుపడాలని, మురుగు కాలువల నిర్వహణలో అలసత్వం వహించరాదని అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అధికారులు, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, హౌసింగ్ డి.ఈ భగవంత్ రావు, ఏ.ఈ నసీర్, కౌన్సిలర్లు పద్మవర్ రాకేష్, గంట జీవన్, మెస్రం విలాస్, తోకల నరేష్, ఇజ్జగిరి సంజయ్, కాలనీవాసులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదు: పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవసరమైన మేరకు గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితర ఉన్నతాధికారులతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల సరఫరా పరిస్థితి, రైతులకు సాగునీటి అందుబాటు, ఇతర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.




మంతి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గ్యాస్ సిలిండర్ల సరఫరా సజావుగా కొనసాగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగినంత స్టాక్ అందుబాటులో ఉంచామని, సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల లభ్యతపై వ్యాప్తి చెందుతున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు.

జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు: జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా కలెక్టరేట్ విసి హాల్ నుండి నుంచి పాల్గొన్న అనంతరం అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో రైతుల పంటలకు అవసరమైన సాగునీరు కూడా సమృద్ధిగా అందుబాటులో ఉందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుందని, వినియోగదారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గ్యాస్ రీఫిల్లింగ్ గడువును 15 రోజుల నుండి 20 రోజులకు పెంచడం జరిగిందని, దీనివల్ల ఎటువంటి కొరత ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో సిలిండర్ల స్టాక్ తగినంతగా అందుబాటులో ఉందని కలెక్టర్ వివరించారు. ప్రజలు అనవసరంగా భయాందోళనతో గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూ కట్టవద్దని కోరారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పౌర సరఫరాల శాఖ అధికారులు, గ్యాస్ కంపెనీ ప్రతినిధులతో నిరంతరం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ లేదా సరఫరలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1800-425-1939 కు సంప్రదించి తెలియజేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ సురేందర్ రావు, ఎస్ఈ ప్రభుకళ్యాణ్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, పౌరసరఫరాల అధికారి నందిని, మార్కెటింగ్ అధికారి గజానన్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగంగా ఈరో-నెట్ (ERO-NET) పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న ఫారాల అప్‌డేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఓటర్ల నమోదు, ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమాల పురోగతిపై ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లాల ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ విసి హాల్ నుండి ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా నివేదిక తెలిజేయజేస్తూ, జిల్లాలోని ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఓటర్ల నమోదు ప్రస్తుతం 55 శాతానికి చేరిందని, 30 శాతం కంటే తక్కువ నమోదు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా రేపు (శనివారం) బూత్ స్థాయి అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని 595 పోలింగ్ కేంద్రాలకు ఇప్పటికే బి.ఎల్.ఓలను నియమించామని, రాజకీయ పార్టీలు తమ ఏజెంట్లను త్వరితగతిన నియమించుకోవాలని ఇప్పటికే సూచించినట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో పారదర్శకత కోసం ఒకే రకమైన పోలికలు ఉన్న ఓటర్ల నమోదులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న 600 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చామని, రాబోయే ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని నివేదించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు పంచాపూల, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం: పరీక్షలు రాయబోయే విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** మార్చి 13, 2026- నిర్మల్:- రేపటి నుంచి జరగబోయే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని వివరించారు. పదవ తరగతి పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేస్తామని వెల్లడించారు.

పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులందరికీ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకావాలని అన్నారు. విద్యార్థులంతా సమయానికి పరీక్ష కేంద్రాల్లోనికి చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# తిరుమలలో మరో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్

తిరుమల మార్చి 13, టీటీడీ తిరుమలలో ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని టీటీడీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ ఆలయాలు, సత్రాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, కల్యాణ మండపాల భద్రతను పర్యవేక్షించేందుకు, భక్తుల భద్రత, నిఘా కోసం రూ.10.75 కోట్ల అంచనా వ్యయంతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని పాలకమండలి సమావేశంలో నిర్ణయించారు. తిరుపతిలోని అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఆవరణలో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు.తిరుమల మినహా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఆలయాలతో పాటుగా ఇతర సంస్థలు, సత్రాలు, కళ్యాణ మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు కనెక్ట్ చేస్తారు. ఇక్కడి నుంచి భద్రతాపరమైన అంశాలపై రియల్ టైమ్ రివ్యూ ఉంటుంది. తిరుపతిలోని టీటీడీ అడ్మినిస్ట్రేటివ్ భవనంలో డేటా సెంటర్ ఉంది.. దానికి పశ్చిమవైపు ఉన్న ఖాళీ స్థలంలో మూడు అంతస్తుల్లో ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ రాబోయే రోజుల్లో చాలా కీలకంగా మారుతుందంటున్నారు.ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ మొదటి అంతస్తులో సర్వర్ రూమ్‌తో పాటుగా యూపీఎస్ రూమ్, స్టోర్‌లు ఏర్పాటు చేస్తారు. రెండో అంతస్తులో టీటీడీ ఆలయాల కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉంటుంది. మూడో అంతస్తులో టీటీడీ విద్యా సంస్థలు, సోషల్ మీడియా వంటి విభాగాల కమాండ్ కంట్రోల్ కోసం కేటాయిస్తారు. ప్రస్తుతానికి రూ.10.75 కోట్ల అంచనాతో టెండర్లు పిలవనున్నారు. భవన నిర్మాణానికి, మౌలి వసతులకు కలిపి రూ.6.15 కోట్లు అవుతుందని అంచనా వేస్తున్నారు. ఏసీ సౌకర్యం కోసం రూ.2.30 కోట్లు, యూపీఎస్, బ్యాటరీలకు: రూ.1.30 కోట్లు అవుతుందని భావిస్తున్నారు. త్వరలోనే డీపీఆర్ రెడీ చేసి టెండర్లను పిలిచే అవకాశం ఉంది.తిరుమలలో ఇప్పటికే ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. గతేడాది సెప్టెంబర్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సెంటర్‌న ప్రారంభించారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల ఇబ్బందులకు చెక్ పెట్టేలా వైకుంఠం-1 కాంప్లెక్స్‌లో దీనిని ఏర్పాటు చేశారు. ఈ సెంటర్ ద్వారా భక్తుల రద్దీ నియంత్రణ, వసతి, భద్రతను పర్యవేక్షిస్తారు. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను దాతల సహకారంతో ఏర్పాటు చేశారు.

# స్టీల్ ప్లాంట్ కు వార్ ఎఫెక్ట్

విశాఖపట్టణం మార్చి 13, పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం ఇప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ యుద్ధ పరిస్థితుల వల్ల అంతర్జాతీయంగా ఇంధన సరఫరాలో మార్పులు రావడం, మన దేశీయ అవసరాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఇప్పుడు విశాఖ ఉక్కు పరిశ్రమను ఇబ్బందుల్లో పడేస్తోంది. ఇప్పుడు విశాఖ ఉక్కు పరిశ్రమను నడపడానికి అత్యంత కీలకమైన ఎల్పీజీ సరఫరా నిలిచిపోయే పరిస్థితి రావడంతో, మోర పది రోజుల్లో ఉత్పత్తి మొత్తం ఆగిపోయే ప్రమాదం ఏర్పడింది. ఈ సంక్షోభంపై స్టీల్ అధికారులు, కార్మిక సంఘాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌లోని స్టీల్ మెల్టింగ్ షాప్ అత్యంత కీలకమైన విభాగం, ఇక్కడ తయారైన స్టీల్ బ్లూమ్స్ అవసరమైన పరిమాణంలో కట్ చేయడానికి ఎల్పీజీని వినియోగిస్తారు. ప్రతి రోజూ సుమారు నాలుగు వేల బ్లూమ్స్ కట్ చేయాల్సి ఉంటుంది. ఈ బ్లూమ్స్ కట్ చేస్తే బెడ్ ఖాళీ అవుతుంది. తద్వారా నిరంతరం కాస్టింగ్ ప్రక్రియ ఇబ్బంది లేకుండా సాగుతుంది. ఈ కటింగ్ ప్రక్రియలో ఎల్పీజీకి వేరే ప్రత్యామ్నాయం ఏదీ అందుబాటులో లేదు. ఒక వేళ గ్యాస్ సరఫరా ఆగిపోతే కటింగ్ ఆపవలసి ఉంటుంది. దీంతో ప్లాంట్ మొత్తంలో ఉత్పత్తి ప్రక్రియ ఆగిపోయే ప్రమాదం ఉంది. దీని వల్ల ప్లాంట్ ప్రతి రోజూ ఉత్పత్తి చేసే పది వేల టన్నుల ఫినిష్డ్ స్టీల్ ఆగిపోతుంది. ఇది సంస్థకు భారీ ఆర్థిక నష్టాన్ని మిగులుస్తుంది. ప్లాంట్‌లో పనులు కోసం రోజుకు సుమారు 13 టన్నుల ఎల్పీజీ అవసరం. ప్లాంట్‌లో మొత్తం 325 టన్నుల ఎల్పీజీని దాచుకునే సౌకర్యం ఉంది. ప్రస్తుతం ప్లాంట్‌లో నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయి. ఒక అంచనా ప్రకారం 156 టన్నుల గ్యాస్ మాత్రమే ఉంది. ఉన్న నిల్వలు ప్రస్తుత వినియోగం ప్రకారం మరో పది రోజులకు సరిపోతాయి. పది రోజుల తర్వాత గ్యాస్ రాకపోతే ప్లాంట్ మూతపడుతుందని అధికారులు చెబుతున్నారు. ఇలాంటి సంక్షోభం ఎదుర్కోవడం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఇది మొదటిసారి కాదు. 2022లో దేశంలో బొగ్గు సంక్షోభం వచ్చినప్పుడు కూడా నెల రోజుల పాటు ప్లాంట్‌కు బొగ్గు అందలేదు. ఇప్పుడు అలాంటి పరిస్థితి మళ్లీ రిపీట్ అవుతోంది. పరిస్థితిని అధికారులు, కార్మిక సంఘాలు విశాఖ ఎంపీ భరత్‌కు వివరించారు. వెంటనే స్పందించిన భరత్ ఢిల్లీలోని కేంద్ర పెట్రోలియం శాఖ ఉన్నతాధికారులతో చర్చించారు. స్టీల్ ప్లాంట్‌కు గ్యాస్ సరఫరా నిలివేస్తే ఉత్పత్తి ఆగిపోతుందని వేల మందిపై ప్రభావం ఉంటుందని తెలియజేశారు. సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ విజ్ఞప్తికి అధికారులు సానుకూలంగా స్పందించినట్టు సమాచారం.

# జువ్వలదిన్నె వద్ద ఫిషింగ్ హార్బర్

నెల్లూరు మార్చి 13, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు వేదిక అయింది. దేశీయ సముద్ర సాంకేతికత , రక్షణ రంగ ఉత్పత్తిని బలోపేతం చేసే దిశగా, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ సమీపంలో ప్రపంచంలోనే మొట్టమొదటి అటానమస్ మారిటైమ్ షిప్‌బిల్డింగ్ అండ్ సిస్టమ్స్ సెంటర్ ఏర్పాటు కానుంది. సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బోగోలు మండలం బంగాళాఖాతం తీరంలో ఈ కేంద్రాన్ని నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూమిపూజ నారా లోకేష్ చేతుల మీదుగా జరిగింది. దాదాపు 29.58 ఎకరాల విస్తీర్ణంలో మొదటి విడతగా చేపడుతున్న ఈ ప్రాజెక్టులో స్వయంప్రతిపత్తి కలిగిన నౌకల నిర్మాణం , పరిశోధన మరియు అభివృద్ధి , షిప్ మెయింటెనెన్స్ అండ్ రిపేర్ వంటి అత్యాధునిక సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో ఉండనున్నాయి. ప్రధానంగా రక్షణ, వాణిజ్య , తీరప్రాంత భద్రతా అవసరాల కోసం మానవరహిత ఉపరితల నౌకలు, అటానమస్ అండర్ వాటర్ వెహికల్స్ డిజైన్ చేయడం, నిర్మించడంపై ఈ కేంద్రం దృష్టి సారించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెరైన్ రోబోటిక్స్ వంటి అధునాతన సాంకేతికతలను ఇక్కడ వినియోగించనున్నారు.ఈ కేంద్రం ఏర్పాటుతో రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా భారీ ఊతం లభించనుంది. దీని ద్వారా దాదాపు 300 మందికి పైగా ఇంజనీర్లు, నేవల్ ఆర్కిటెక్టులు , ఇతర సాంకేతిక నిపుణులకు ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. అంతేకాకుండా, ఇక్కడి ఎంఆర్‌ఓ ఫెసిలిటీ వల్ల స్థానిక మత్స్యకారుల బోట్లు, కోస్ట్‌గార్డ్ , నేవీ నౌకల మరమ్మతులు వేగంగా జరిగి, పనిదినాల నష్టం తగ్గుతుంది. మత్స్యకారులకు రియల్ టైమ్ ఫిష్ లొకేషన్ మ్యాప్స్, శాటిలైట్ వెదర్ అలర్ట్స్ వంటి సాంకేతిక సాయం కూడా అందనుంది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే నెల్లూరు జిల్లా అంతర్జాతీయ సముద్ర సాంకేతిక చిత్రపటంలో కీలక స్థానాన్ని ఆక్రమిస్తుంది. అత్యాధునిక సెన్సార్ ఇంటిగ్రేషన్, నావిగేషన్ సిస్టమ్స్ మరియు రిమోట్ కంట్రోల్ టెక్నాలజీలతో రూపొందే ఈ నౌకలు సముద్ర నిఘా, మైన్ డిటెక్షన్ , లాజిస్టిక్స్ సపోర్ట్ వంటి కీలకమైన కార్యకలాపాల్లో దేశానికి రక్షణ కవచంలా మారనున్నాయి.

# కంటోన్మెంట్ సీఈవో తో ఎమ్మెల్యే శ్రీగణేష్ భేటి

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సి.ఇ.ఓ అరవింద్ కుమార్ ద్వివేది ని, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, బోర్డు కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ భేటీలో ముఖ్యంగా రంజాన్ పండుగ సందర్భంగా నియోజకవర్గంలో ముస్లిం సోదర సోదరీమణులు ఆనందంగా పండుగను జరుపుకునేలా అన్ని దర్గాలు, మజీద్ లు, వీధులన్నీ శుభ్రంగా ఉండేలా, వీధి దీపాలు అన్ని పూర్తి స్థాయిలో వెలిగేలా, డ్రైనేజీలు, మ్యాన్ హోల్స్ లను శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. అదే విధంగా వేసవిలో నియోజకవర్గ ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా పాడైపోయిన బోర్లను బాగు చేయించాలని, అవసరమైన చోట కొత్త బోర్లు వేయించి, సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ సూచించడంతో, సి.ఇ.ఓ సంబధిత అధికారులకు వెంటనే తన కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలోనే తగిన ఆదేశాలు జారీ చేసి, పనులను వెంటనే చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు.

# అడవుల సంరక్షణలో మీడియా పాత్ర కూడా కీలకమే

అసిఫాబాద్ అడవులను సంరక్షించడం అటవీశాఖ అధికారులు, సిబ్బందితో పాటు మీడియా పాత్ర కూడా కీలకమే అని అన్నారు కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అటవిశాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్. కుమురంభీం జిల్లా సిర్పూర్ అటవీ రేంజ్ పరిధిలోని ఇటిక్యాల పహాడ్ గ్రామంలో అటవిశాఖ అధికారులు మరియు మీడియా ప్రాధాన్యత అనే అంశంపై వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సంధర్బంగా జిల్లా అటవిశాఖ అధికారి మాట్లాడుతూ కుమురం భీం జిల్లాలో కవ్వాల్ టైగర్ కారిడార్ తో పాటు పొరుగున ఉన్న మహారాష్ట్రలోని తాడోబా చత్తీస్గఢ్ లోని ఇంద్రావతి అభయారణ్యాలకు తోడు ప్రాణహిత నది ఉండడంవల్ల జిల్లాలో పెద్దపులుల సంఖ్య పెరుగడమే కాకుండా వాటి సంతానోత్పత్తికి అనుకూల వాతావరణం ఉందని అన్నారు. ఇక్కడి అటవీ ప్రాంతాన్ని తమ ఆవాస కేంద్రాలుగా అవి ఏర్పర్చుకోవడం విశేషమని తెలిపారు. అటవిశాఖ సిబ్బంది నిరంతర పర్యవేక్షణలో భాగంగా ఆటవులతో పాటు వన్యప్రాణుల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు రెండు లక్షల నలభై వేల హెక్టార్లలో అటవీ ప్రాంతం ఉందని వీటి సంరక్షణ కేవలం తమ బాధ్యత మాత్రమే కాదని అందుకు గాను మీడియా కూడా తోడ్పాటు అందించాలని కోరారు. పెద్దపులుల అవాస కేంద్రమైన ఇటిక్యాల పహాడ్ గ్రామ సరిహద్దుల్లో సుమారు 1000 ఎకరాల్లో ప్లాంటేషన్ ను ఏర్పాటు చేసి పులుల మరియు అటవీ జంతువుల సంచారం తెలుసుకునేందుకు ట్రాప్ కెమెరాలను అమర్చి వాటి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో సిర్పూర్ తాలుకాను టైగర్ కారిడార్ గా మార్చి పులుల సందర్శన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఇదివరకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలను పంపించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐ.ఎఫ్.ఎస్ అధికారి భార్గవ్ తో పాటు కాగజ్ నగర్ ఎఫ్.డి.ఓ. అప్పయ్య జిల్లా అటవిశాఖ సిబ్బంది, వివిధ మండలాల పాత్రికేయులు పాల్గొన్నారు.

# 25 మంది ఎమ్మెల్యేల్లో కనిపించని మార్పు

గుంటూరు, మార్చి 13, ప్రజాస్వామ్యంలో భారీ మెజార్టీ అనేది ఒక వరంలా కనిపించినప్పటికీ, సరైన నియంత్రణ లేకపోతే అది అధికార పార్టీకి శాపంగా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ఎదుర్కొంటున్న అంతర్గత సవాళ్లు, చంద్రబాబు నాయుడు హెచ్చరికలు ఈ దిశగానే సాగుతున్నాయి 2024 ఎన్నికల్లో కూటమికి వచ్చిన అఖండ మెజార్టీ, క్షేత్రస్థాయిలో కొందరు ఎమ్మెల్యేలలో ఒక రకమైన అజాగ్రత్తను పెంచినట్లు కనిపిస్తోంది. ప్రతిపక్షం బలంగా లేకపోవడం, అసెంబ్లీకి రాకపోవడంతో, తిరుగులేని ఆధిపత్యం చూపిస్తూ మమ్మల్ని అడిగే వారే లేరు అనే ధోరణి కొందరిలో కనిపిస్తోంది. గతంలో చంద్రబాబు నాయుడు హెచ్చరించినట్లుగా, దాదాపు 40 మంది ఎమ్మెల్యేల గ్రాఫ్ ఆశాజనకంగా లేకపోవడానికి ప్రధాన కారణం ఇదే. ప్రజలకు అందుబాటులో ఉండటం కంటే, ఇతర వ్యాపకాల్లో నిమగ్నమవ్వడం పార్టీకి దీర్ఘకాలికంగా నష్టం చేసే అంశం.చంద్రబాబు నాయుడు క్రమశిక్షణ విషయంలో ఎంత కఠినంగా మాట్లాడుతారో, రాజకీయ వ్యూహాల విషయంలో అంత వెయిట్ అండ్ వాచ్ విధానాన్ని అనుసరిస్తారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఆయన నిరంతరం సర్వేలు చేయిస్తూ, లోపాలను సరిదిద్దుకోవాలని హెచ్చరిస్తూనే ఉన్నారు. మొత్తం నలభై మంది గీత దాటారని హెచ్చరికలు జారీ చేశారు. వారిలో 15 మంది దారికి వచ్చినా, మిగిలిన 25 మందిలో మార్పు రాకపోవడం చంద్రబాబు నాయకత్వ పటిమకు ఒక పరీక్షగా మారింది. ఇనుమును నానబెడతారు కానీ చర్య తీసుకోరు అనే విమర్శ ఆయనపై పాతదే. నిర్ణయం తీసుకోవడంలో చేసే జాప్యం, తప్పు చేస్తున్న వారికి పరోక్షంగా వెసులుబాటు కల్పించినట్లవుతోందని టీడీపీ వర్గాలు అంటున్నాయి.బలమైన ప్రతిపక్షం ఉన్నప్పుడు అధికార పార్టీ ఎమ్మెల్యేలు అప్రమత్తంగా ఉంటారు. ఎక్కడ తప్పు చేసినా ప్రతిపక్షం ఎండగడుతుందనే భయం ఉంటుంది. కానీ ఇప్పుడు ఏపీలో ప్రతిపక్షం యాక్టివ్‌గా లేకపోవడంతో, ఎమ్మెల్యేల ఆగడాలకు అడ్డులేకుండా పోతోందనే వాదన ఉంది. ఇసుక, భూ దందాలు లేదా స్థానిక వివాదాల్లో ఎమ్మెల్యేల ప్రమేయం పెరుగుతుండటం వల్ల ప్రభుత్వ ప్రతిష్ఠ మసకబారుతోంది. ప్రజలు ప్రతిపక్షాన్ని చూసి కాదు, అధికార పార్టీ ప్రవర్తనను చూసి తీర్పు ఇస్తారని నేతలు మర్చిపోతున్నారు. కనీసం నలుగురైదుగురు ఎమ్మెల్యేలపై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు భావించడం వెనుక ఒక బలమైన సందేశం ఉంది. తప్పు చేస్తే ఎవరినీ వదిలిపెట్టను “ అని నిరూపిస్తేనే మిగిలిన వారు దారికి వస్తారు. అయితే, కూటమి రాజకీయాల్లో ఒక ఎమ్మెల్యేపై చర్య తీసుకోవడం వల్ల స్థానిక సమీకరణాలు మారుతాయనే భయం చంద్రబాబును వెనక్కి లాగుతున్నట్లుగా కనిపిస్తోంది. కేవలం హెచ్చరికలకే పరిమితమైతే.. జరగాల్సిన నష్టం జరిగిపోతుందని, వచ్చే ఎన్నికల నాటికి ప్రజల్లో వ్యతిరేకత తీవ్రస్థాయికి చేరుతుందన్న ఆందోళన ఆ పార్టీలో ఉంది. చరిత్రను పరిశీలిస్తే, గతంలో అత్యధిక సీట్లు సాధించిన ప్రభుత్వాలు తమ సొంత ఎమ్మెల్యేల అతివిశ్వాసం వల్లే పతనమైన సందర్భాలు ఉన్నాయి. ఎమ్మెల్యేలు ప్రజలకు దూరం కావడం అనేది ఒక అంటువ్యాధి లాంటిది. ఒకరిని చూసి మరొకరు అక్రమాలకు పాల్పడితే, అది మొత్తం వ్యవస్థను కుప్పకూల్చుతుంది. అధిక మెజార్టీ ఉంది కదా అని ఎమ్మెల్యేలను సరిగ్గా దారిలో పెట్టలేకపోతే, ఆ మెజార్టీయే టీడీపీకి భవిష్యత్తులో అతిపెద్ద బలహీనతగా మారే అవకాశం ఉంది. చంద్రబాబు నాయుడు ఇప్పుడు సంధిగ్ధంలో ఉన్నారు. పార్టీ ప్రతిష్ఠను కాపాడుకోవడానికి కఠినంగా వ్యవహరించాలా లేక ఎమ్మెల్యేలను బుజ్జగించి దారికి తెచ్చుకోవాలా అనే అంశంపై ఆయన ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని పార్టీ క్యాడర్ సలహాలు ఇస్తోంది.

# వేటుకు సిద్ధమవుతున్న అధినేత

విజయవాడ, మార్చి 13, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక దిశగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. నలుగురు ఎమ్మెల్యేలపై వేటు వేయడానికి చంద్రబాబు సిద్ధమవుతున్నారు. అయితే వేటు ఏ రూపంలో ఉంటుంది? ఎవరిపై ఉంటుందన్న చర్చ ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో జోరుగా జరుగుతుంది. ఇటీవల చంద్రబాబు నాయుడు టీడీపీ ఎమ్మెల్యేల పనితీరుపై సమీక్షించారు. గతంలో నలభై మంది ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తిని చంద్రబాబు వ్యక్తం చేశారు. ఆ నలభై మంది ఎమ్మెల్యేలతో చంద్రబాబు పిలిచి వన్ టు వన్ మాట్లాడారు. పనితీరు మెరుగు పర్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆ నేపథ్యంలో మరోసారి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేల పనితీరుపై సమీక్ష జరిపారు.మద్యం కేసుఎమ్మెల్యేలు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లకపోవడం, కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండకపోవడం, తమ వ్యాపారాలకే పరిమితం కావడంతో పాటు నియోజకవర్గంలో ఇసుక, మద్యం వంటి వాటిల్లో ఆరోపణలు ఎదుర్కొనడం వంటి వాటిపై కేంద్ర పార్టీ నుంచి మాత్రమే కాకుండా నిఘా వర్గాల ద్వారా నివేదికను తెప్పించుకున్నారు. ఎమ్మెల్యేల పనితీరు బాగా లేకపోతే, వారిపై ప్రజల్లో అసంతృప్తి పెరిగితే ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం కష్టమని భావించి ఎమ్మెల్యేల పనితీరుపైనే చంద్రబాబు ఎక్కువ ఫోకస్ పెట్టారు. తన తెలుగుదేశం పార్టీకి చెందిన 130 మందికి పైగా ఎమ్మెల్యేల్లో నలభై మందిపై ప్రజలు పెదవి విరుస్తున్నారని, ఆ నియోజకవర్గాల్లో ష?టీ ఇబ్బందులు ఎదుర్కొంటుందని గుర్తించారు.నష్ట నివారణ చర్యల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లయినా పార్టీ పనితీరును మార్చుకోని నలభై మంది ఎమ్మెల్యేలను గుర్తించి తిరిగి వారి పనీతీరును సమీక్షించిన చంద్రబాబు అందులో నలుగురు మాత్రం పార్టీ లో ఉంటే ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువ అని భావిస్తున్నారు. దీంతో ఆ నలుగురిపై చర్యలు తీసుకోవాలని సిద్ధమయ్యారు. కోస్తా జిల్లా నుంచి ఇద్దరు, రాయలసీమ జిల్లా నుంచి ఒకరు, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి మరొకరు ఈ వేటు పడే వారిలో ఉన్నట్లు సమాచారం. వీరికి ఫైనల్ వార్నింగ్ కూడా పూర్తి కావడంతో ఇక ఉపేక్షించి లాభంలేదని భావించిన చంద్రబాబు త్వరలోనే ఆ నలుగురిపై సస్పెన్షన్ వేటు వేసి, ఆ నియోజకవర్గాలకు పార్టీ ఇన్ ఛార్జులను నియమిస్తారన్న టాక్ పార్టీలో బాగా నడుస్తుంది. ఆ నలుగురు ఎవరన్న దానిపైనే ఇప్పుడు టీడీపీలో ఉత్కంఠ నెలకొంది.

# ఏకలవ్య పాఠశాల విద్యార్థులకు అస్వస్థత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లిలోని ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్ లో ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బుధవారం రాత్రి జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం రాత్రి భోజనం అనంతరం సుమారు 11 గంటల సమయం నుంచి 29 మంది విద్యార్థులు వాంతులు విరోచనాలు బాధపడ్డారు..విద్యార్థులను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాల్సిన పాఠశాల యాజమాన్యం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పాఠశాలలోనే విద్యార్థులకు ఫ్లూయిడ్స్ ఎక్కిస్తూ కాలయాపన చేశారు..

గురువారం ఉదయం పట్వారిగూడెం ఆసుపత్రి వైద్యా సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులకు చికిత్స అందించగా 26మంది విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడగ..మిగిలిన మరో ముగ్గురు విద్యార్థులు మాత్రం గురువారం రాత్రి వరకు వాంతులు విరోచనాలు కొనసాగుతున్నాయి.వీరికి పాఠశాలలోని నర్సు సాయంతో చికిత్స అందిస్తున్నారు.. గురువారం రాత్రి వరకు విద్యార్థులు అస్వస్థకు గురైన విషయాన్ని అటు పాఠశాల యాజమాన్యం గాని ప్రభుత్వ వైద్యులు కానీ బయటికి చెప్పకపోవడం విశేషం.

నెమ్మదిగా విషయం దమ్మపేట మండల తహసిల్దార్ రామ్ నరేష్ కు చేరడంతో ఆయన హుటాహుటిన పాఠశాలకు చేరుకొని విద్యార్థులను పరిశీలించారు . అప్పటికే ముగ్గురు విద్యార్థులు పూర్తిగా నిరసించి కనిపించడంతో చలించిన తహసిల్దార్ పాఠశాల యాజమాన్యం పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు..విద్యార్థులు నీరసంతో ఉన్నప్పటికీ అక్కడే ఉండి విద్యార్థులను పర్యవేక్షించాల్సిన డాక్టర్ సైతం అందుబాటులో లేకపోవడం పట్ల మరింత ఆగ్రహానికి గురయ్యారు వెంటనే ప్రభుత్వ డాక్టర్ కు ఫోన్ చేసి వెంటనే పాఠశాలకు రావాలని ఆదేశించారు.108 అంబులెన్స్ వాహనాన్ని సైతం రప్పించి ఇద్దరు విద్యార్థులకు మెరుగైన వైద్యం కోసం సత్తుపల్లి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

స్థానిక ఎమ్మెల్యే స్వగ్రామంలో ఎమ్మెల్యే నివాసానికి 1000 మీటర్ల దూరంలోనే ఉన్న ఈ పాఠశాలలో ఇలాంటి సంఘటన చోటు చేసుకున్నప్పటికీ కనీసం ఎమ్మెల్యేకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.అధికారుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదినారాయణ పాఠశాలకు చేరుకొని పాఠశాల యాజమాన్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో ఇతర రాష్ట్రాల బోధన సిబ్బంది ఉండటంతో అటు గిరిజన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇక్కడ అధ్యాపకు బృందంలో విద్యార్థులను పట్టించుకునే వారే లేరని తాను పాఠశాలలను సందర్శించిన సమయంలో కూడా ఇన్చార్జిలుగా ఎవరు విధులు నిర్వర్తించడం లేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

తాను అందుబాటులో ఉన్నప్పటికీ ఇలాంటి సంఘటన జరిగిన సమయంలో కూడా తనకు కనీస సమాచారం ఇవ్వకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ఆదినారాయణ, దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి అనారోగ్యానికి కారణమైన వారిపై తప్పక చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# గ్యాస్ వినియోగం 30నుండి 40 శాతం తగ్గించి వాడాలి

## త్వరలో ఈ సంక్షోభం నుంచి బయటపడతాం

సికింద్రాబాద్ తెలంగాణ హోటల్స్ అసోసియేషన్, తెలంగాణ ఎల్పీజీ డిస్టిబ్యూటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సికింద్రాబాద్ లో సమావేశమైయారు. గ్యాస్ సంక్షోభంపై చర్చించారు. ఇబ్బందులను అధిగమించడపై సమగ్ర చర్చ జరిగింది. ఈ సంక్షోభం నుండి బయట పడే వరకు గ్యాస్ వినియోగంలో పొదుపు పాటించాలని నిర్ణయించారు.

తెలంగాణ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాత బాకీలు చెల్లించడంతో పాటు ఎప్పటికప్పుడు నగదు చెల్లించి గ్యాస్ ను కొనుగోలు చేయాలి. కొన్ని రోజుల్లోనే ఈ సమస్య కొద్దిగానైనా బయటపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల ద్వారా వివిధ మార్గాలు, కొత్త ప్రాంతాల నుండి గ్యాస్ వచ్చే అవకాశం ఉంది. హోటల్ పరిశ్రమ వాణిజ్య గ్యాస్ డీలర్స్ కు మధ్య ప్రధాన భాగస్వామ్యం ఉంది. హోటల్ పరిశ్రమపై వేలాది మంది ఉపాధి పొందుతున్నారు. ఈ పరిశ్రమ మూతపడితే దాని ప్రభావం సమాజంపైన, ప్రభుత్వంపైన కూడా అధికంగా ఉంటుందని అన్నారు.

## రైతులకు శాశ్వత పరిష్కారం భూ భారతి చట్టం ద్వారానే కాబోతుంది

### తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం, గిర్మాపూర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి?సమగ్ర భూసర్వే కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గోన్నారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రక్రియను స్వయంగా పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. తరువాత ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం,ధరణి స్థానంలో భూ భారతి వ్యవస్థను తీసుకొచ్చామని. గత పాలకుల నిర్లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థ గందరగోళానికి గురైందని అన్నారు.రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో అధికారులు గ్రామాలకే వచ్చి సమగ్ర సర్వే నిర్వహిస్తున్నారని చెప్పారు. సర్వే సమయంలో ఎదురయ్యే సమస్యలను రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.భూ భారతి చట్టం ద్వారా రైతులకు పారదర్శకమైన, సుస్థిరమైన భూ రికార్డు వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

## సాలూరు టీడీపీలో తారాస్థాయికి చేరిన విభేదాలు

సాలూరు టీడీపీలో వర్గ విభేదాలు తారాస్థాయికి చేరాయి. తాజాగా మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఉపాధ్యక్షుడు భంజ్దేవ్ ఇంటికి పోలీసులు వచ్చారు. మంత్రి సంధ్యారాణి పీఏ సతీష్ అత్యాచారం కేసులో భంజ్దేవ్ను విచారించటానికి ఆయన నివాసానికి పోలీసులు వచ్చారు. పీఏ బాధితురాలు భంజ్దేవ్తో ఫోన్లో మాట్లాడిందని, కేసు వెనుక భంజ్దేవ్ పాత్ర ఉందన్న కోణంలో పోలీసులు ప్రశ్నించారు. చాలామంది బాధితులు తనకు ఫోన్ చేస్తారని, ఆ కాల్ డేటాతో కేసులలో ఇరికిస్తారా అని భంజ్దేవ్ పోలీసులను నిలదీసారు. గుమ్మడి సంధ్యారాణి తీరుపై పార్టీ అధిష్టానంతో మాట్లాడుతానని అయన భంజ్ దేవ్ అన్నారు. పీఏ సతీష్ కోసం సీనియర్ నాయకులను అనుమానించి, అవమానిస్తారా అని భంజ్ దేవ్ మండిపడ్డారు.

## ఆటవీ అధికారులపై సీఎం అసహం

కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేసారు. గిరిజన ప్రాంతాల్లో బోర్లు వేయడానికి కుడా ఆటవీ శాఖ అభ్యంతరం చెబుతుందని అయన దృష్టికి రాగానే అయన ఒక్కింత సిరీయస్ అయ్యారు. ఆటవీ అధికారులను ఉద్దేశించి మిమ్మల్ని కిడ్నాప్ చేసి అక్కడ పెట్టాలి.. అప్పుడు మీరు కరెక్ట్ అవుతారని అన్నారు. మీరు ఇద్దరూ కూర్చొని ఏం చేస్తారో తెలియదు. సమస్య పరిష్కారం కావాలని అన్నారు. ముఖ్యమంత్రి పదవి కొత్త కాదు, ఇది నాలుగోసారి. వాట్ నాన్సెన్స్ యూ ఆర్ క్రియేటింగ్ అని గరం అయ్యారు.

## యనమలకుదురు దేవాలయం చోరీ కేసు

## పరారీలో ఈవో భవాని

విజయవాడ యనమలకుదురు శివాలయంలో నగదు మాయంపై దేవదాయ శాఖ అధికారులు విచారణ ప్రారంభించారు. ఆలయ ఈవో, అర్చకులు కలిసి రూ.10 లక్షలకు పైగా నగదు మాయం చేసిన వైనం తెలిసిందే. అంతరాలయం హుండీ మారు తాళం తయారు చేసి నగదు చోరీ జరిగింది. పంపకాల్లో తేడా రావడంతో.. హుండీ దొంగలు మద్యం దుకాణంలో పంచాయితీ పెట్టుకున్నారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ సంగా నరసింహారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయింది. ఇద్దరు పూజారులతో పాటు మరొకరిని పోలీసులు అరెస్ట్ చేసారు. ఆలయ ఈవో భవానీ పరారీలో వున్నారు. అధికారులు చోరీ పై పూర్తి విచారణ చేసి దేవాదాయశాఖ కమిషనర్ కు రిపోర్టు పంపారు. ఈవో భవానీ స్థానంలో కానూరుకు చెందిన మరో ఈవోను నియమించారు.

## నీరు లేకుండా ఎండుతున్న పోలాలు

మహబూబాబాద్ జిల్లాలో సాగు నీరు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయి. కళ్లముందే కోత దశకు వచ్చిన పొలాలు ఎండిపోతుండడంతో రైతన్నల ఆవేదన అంతా ఇంతా కాదు. నర్సింహులపేట మండలం జయపురం, ముంగిమడుగు, రామన్నగూడెం గ్రామాల పరిధిలో సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. ఎండిపోతున్న పంటలను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. జేసీబీలతో వాగుల్లో గుంతలు తవ్వినా నీళ్లు సరిపోకపోవడంతో రైతులు ఆందోళన పడ్డారు. ప్రభుత్వం వెంటనే సాగునీటి సమస్యలను తీర్చి తమ పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

## సంగారెడ్డిలో గ్యాస్ సిలిండర్ కష్టాలు షురూ

సంగారెడ్డి జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ కష్టాలు ప్రారంభమయ్యాయి. గ్యాస్ బుక్ చేసి 5 రోజులైనా సిలిండర్ రాకపోవడంతో ఏజెన్సీ వద్దకు వినియోగదారులు క్యూ కడుతున్నారు. శుక్రవారం ఉదయం నుంచి గ్యాస్ ఏజెన్సీ వద్ద ఖాళీ సిలిండర్లతో ఎదురు చూస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీ ఓపెన్ చేయగానే సిలిండర్ల కోసం ఒక్కసారిగా ఎగబడ్డారు. ఈ కేవైసీ చేసుకోకపోవడంతో కొందరికి సిలిండరర్లు బుక్ కావడంలేదు.

## గ్రామస్తులపై తేనెటీగల దాడి

సంగారెడ్డి సదాశివపేట మండలంవెంకటాపురం గ్రామంలో తేనీటిగలు రెచ్చిపోయాయి. గ్రామంలో ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేశాయి . తేనెటీగల దాడిలో గాయపడ్డ వారిని 108 అంబులెన్స్లో ఆసుపత్రికి తరలించారు. 108 అంబులెన్స్ సరి పోకపోవడంతో ఎవరికి వారే ఆసుపత్రి వైపు పరుగులు తీసారు. గ్రామంలోకి తేనెటీగలు రావడంతో గ్రామస్తులు పరుగులు పెట్టి ప్రాణాలను కాపాడుకుంటున్నారు..

## తిరుమలాపాలెంలో మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత పేదలకు అండగా ఉందన్నారు.ఇందిరమ్మ ఇళ్ళు,సన్నబియ్యం,రైతులకు రుణమాఫీ లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రం లో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఆయన చెప్పారు.ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 72 వేల ఉద్యోగాలు ఇచ్చామని ఆయన వెల్లడించారు. భవిష్యత్తు లో పేద ప్రజలకు ప్రభుత్వం మరింత అండగా ఉంటుందని ఆయన అన్నారు.

## గ్యాస్ కొరత: కట్టెల ధరలు రెట్టింపు

## హోటళ్లు మూత.




హైదరాబాద్ నగరంలో గ్యాస్ కొరత తీవ్రమైంది. మూడు రోజుల కిందట క్వింటాల్ రూ.1200 ఉన్న కట్టెల ధర ఇప్పుడు రెట్టింపు అయింది. పెళ్లిళ్ల సీజన్, సిలిండర్ల సరఫరా తగ్గడంతో హాస్టళ్లు, రెస్టారెంట్లు టన్నుల కొద్దీ కట్టెలను కొనుగోలు చేస్తున్నాయి. డిమాండ్ పెరగడంతో భువనగిరి, ఆలేరు నుంచి హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున కట్టెలు చేరుకుంటున్నాయి. గ్యాస్ అందుబాటులో లేక కొన్ని హోటళ్లు మూతపడ్డాయి. వినియోగదారులు తెల్లవారుజాము నుంచే కట్టెల మండీల వద్ద బారులు తీరుతున్నారు. గ్యాస్ సిలిండర్ల కోసం ఒక నెల ముందు బుక్ చేసుకోవాలని వినియోగదారులు వాపోతున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కేంద్ర బృందం తనిఖీలు

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కేంద్ర బృందం తనిఖీలు నిర్వహించింది. ఏడుగురు సభ్యులతో కేంద్ర బృందం తనిఖీలు చేసింది. కవరేజీకి వెళ్లిన మీడియా కు అనుమతినివ్వలేదు. ఫోటోలు వీడియోలు తీయొద్దు అంటూ ఆంక్షలు విధించారు. గుట్టుచప్పుడు కాకుండా కేంద్ర బృందం తనిఖీలు నిర్వహించింది.

## కీసరగుట్టలోని శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠాన్ని సందర్శించిన టిటిడి ఛైర్మెన్ బి.ఆర్. నాయుడు



తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ సమీపంలోని కీసరగుట్టలో ఉన్న శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠాన్ని టిటిడి ఛైర్మెన్ బి.ఆర్. నాయుడు శుక్రవారం సందర్శించారు.శ్రీ ఎస్వీ వేద పాఠశాలకు చేరుకున్న ఆయనకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేదాశీర్వచనాల మధ్య ప్రార్థనా మందిరానికి చేరుకుని, వేద పండితులు మరియు విద్యార్థులతో కలిసి శ్రీ వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.తరువాత వేద పండితులు ఆయనకు పుష్పమాల, ఫలాలు, శాలువాతో సత్కారం చేశారు.ఈ సందర్భంగా టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ వేంకటేశ్వర వేద పాఠశాల గురించి టిటిడి ఛైర్మెన్ వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల ఎప్పుడు స్థాపించబడింది, ప్రస్తుతం ఎంత మంది విద్యార్థులు వేద విద్యను అభ్యసిస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వేద విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.వేద పండితులు, విద్యార్థులు మరియు సిబ్బందికి సమస్యలు ఉన్నాయా అని కూడా తెలుసుకున్నారు. పాఠశాలలో లభిస్తున్న సౌకర్యాలపై విద్యార్థులు మరియు అధ్యాపకులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వేద పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ గూడ శ్రీనివాస శర్మ అవధాని మాట్లాడుతూ, ఈ పాఠశాల 1981 సంవత్సరంలో స్థాపించబడిందని, ప్రస్తుతం 132 మంది విద్యార్థులు వేద విద్యను అభ్యసిస్తున్నారని టిటిడి ఛైర్మెన్‌కు తెలిపారు.

## గ్యాస్ సిలిండర్ల కోరత అందోళనలో

## ప్రజలుచింతామోహన్,

శ్రీకాకుళం సెక్స్ రాకెట్ లో మన దేశానికి చెందిన కొంతమంది పెద్దలు ఉన్నారు. వారి పేర్లు త్వరలో బయటికి రాబోతుంది. ట్రంప్ మొదలుకుని, మైక్రోసాఫ్ట్ అధినేత వరకు సెక్స్ రాకెట్ లో కూరుకుపోయారని మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ అన్నారు. ఇరాన్ దేశంలో, టెహ్రాన్ అనే ప్రాంతంలో న్యూడ్ రహస్యాలు, వీడియోలు, ఫోటోలు ఉన్నాయనే అనుమానంతో బాంబులు దాడి ప్రారంభించారు. యుద్ధం ప్రారంభించే రెండు రోజులు ముందు మన దేశ ప్రధాని ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటన ప్రజలందరూ ఆలోచించాలి. ఇరాన్ పై యుద్ధం వల్ల ప్రపంచ దేశాలు సంక్షోభంలో పడిపోయింది. మూడు నెలలకు ఒకసారి గ్యాస్ సిలిండర్ వస్తుందన్న నమ్మకం లేదు. గ్యాస్ సిలిండర్ అయిపోతే, అందుతుందో లేదో అని ఆందోళనలో దేశ ప్రజలు ఉన్నారు. ఎఫ్స్టీన్ అనే వ్యక్తి ప్రపంచ అధినేతలకు అమ్మాయిలను సప్లై చేస్తాడు. అభ్యుదయవాదులుగా ఉండాల్సిన దేశాధినేతలు సెక్స్ రాకెట్ లో ఇరుక్కోవడం గమనార్హం. ఎన్డీఏ ప్రభుత్వం ఇడ్లీ పైన, దోశలు పైన, ఇస్త్రీపైన, చిన్న చిన్న ఉద్యోగస్తులపైన పన్నులు వసూలు చేసి, యుద్ధ విమానాలు కొంటోంది. శాంతి, సంతోషం, సుఖం, సంక్షేమం, అభివృద్ధి దేశానికి కావాలి. లక్షల కోట్లు ఖర్చుపెట్టి, యుద్ధ విమానాలు కొనడం తప్పని అన్నారు.

## జాబ్ క్యాలెండర్ బౌన్స్ అయింది

### నిరుద్యోగులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు

### బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి

హైదరాబాద్ ప్రభుత్వం ప్రజా పాలన,ప్రగతి ప్రోగ్రామ్ కింద 99 రోజుల ప్రణాళిక చేపట్టింది. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కోసం ఒక్క రోజు చర్చించక పోవడం దురదృష్టకరం. రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ పేరుతో నిరుద్యోగులకు ఆశలు కల్పించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో 2 లక్షల ఉద్యోగాలు సంవత్సరానికి ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే పోరాటం చేస్తున్న వారి తలలు పగలగొడుతున్నాదని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు.

యూపీఎస్సి కొత్త నిబంధనతో నెల రోజులు ఆలస్యంగా నోటిఫికేషన్ ఇచ్చింది. జ్యుడీషియరీ వ్యవస్థలో సంస్కరణలు వచ్చాయి. ఏపీ ప్రభుత్వం ఇటీవల కొత్త నిబంధన తెచ్చింది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యపై కమిటీ వేసింది. తెలంగాణ ప్రభుత్వం సిలబస్ కమిటీ వేసి సంవత్సరం అయినా ఉలుకు,పలుకు లేదు. నిరుద్యోగ సమస్య ప్రభుత్వానికి ప్రయారిటీ లేదు. ఉద్యోగాల పేరుతో ప్రభుత్వం నాటకాలాడుతోంది. రాష్ట్రంలో నిరుద్యోగ యువకులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. జాబ్ క్యాలెండర్ అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి ప్రవేశ పెడితే ఇప్పటి వరకు దిక్కు లేదు. జాబ్ క్యాలెండర్ బౌన్స్ అయింది. వీళ్ళు సిపాయిలు అయినట్లు మూసీని ప్రక్షాళన చేసి నైట్ ఎకానమీ తయారు చేస్తారు అంట. ప్రయివేటు ఉద్యోగాలపై ప్రభుత్వం పాలసీ ఏంటి...? కేసీఆర్ హయాంలో ఐటీ ఉద్యోగాలు 10 లక్షలు కొత్తగా వచ్చాయి. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రతి రెండు ఏళ్లకు ఒక సారి పోలీస్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. చివరిగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో 2022లో పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ వచ్చింది. నిరుద్యోగుల పుణ్యంతోనే ఎమ్మెల్యేలు, ఎంపీలు అయ్యారు. దిల్ సుఖ్ నగర్ లో ఆందోళన చేసిన నిరుద్యోగులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. నిరుద్యోగులు రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ మెట్లు ఎక్కే విధంగా చేశారు. రేవంత్ రెడ్డి నిరుద్యోగులను పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిస్తున్నారు. రేవంత్ రెడ్డి తన ప్రభుత్వాన్ని,పాలనను అప్ డేట్ చేసుకోవాలని అన్నారు.

## తాండూరు లో 5 కే రన్

తాండూర్ ప్రజాపాలనబిప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా తాండూర్ మున్సిపల్ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ నుండి విలేమూన్స్ చౌరస్తా వరకు 5ఐ రన్ నిర్వహించరు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు, క్రీడాస్ఫూర్తిని పెంచాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధితో పాటు ఆరోగ్య తెలంగాణ ఏర్పాటు దిశగా 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పరిశుభ్రమైన తాండూర్ దిశగా ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికీ సహకరించాలని ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం ప్రతిరోజూ వ్యాయామం,క్రీడలు,నడక, ఆటల ద్వారా శారీరక–మానసిక దృఢత్వం పెరుగడంతో పాటు మన నిత్య జీవితం ఆనందదాయకంగా ఉంటుందని,ఆరోగ్య తాండూర్బిఅభివృద్ధి తాండూర్ దిశగా మనందరం పార్టీలకు అతీతంగా కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి,వైస్ చైర్మన్, కమీషనర్ మధుసూదన్ రెడ్డి, తాండూర్ ఎమ్మార్వో తారసింగ్,వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్ సిబ్బంది,వాకర్స్ టీం సభ్యులు, పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు..

## పురిట బిడ్డ మృతి ,

## వైద్యుల నిర్లక్ష్యమని బంధువుల అందోళన

తిరుపతి వైద్యాధికారుల నిర్లక్ష్యంతో పురిట బిడ్డ మృతి చెందాడని బంధువులు అందోళనకు దిగారు. బుధవారం ఉదయం ప్రసవ నొప్పులతో మహిళ తిరుపతి ప్రసూతి ఆసుపత్రిలో అడ్మిట్ అయింది. మధ్యాహ్నం మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఆపై మహిళా బీపీ పెరగడంతో తల్లిని ఐసీయూ కు తరలించారు. గురువారం సాయంత్రం బిడ్డకు వైద్యులు ఇంజెక్షన్ ఇచ్చారు. ఇంజెక్షన్ వికటించడంతో శుక్రవారం తెల్లవారిజామున 2 గంటలకు శిశువు మృతి చెందిందని బంధువుల అరోపణ. బిడ్డ మృతి చెందడంపై పొంతనలేని సమాధానం ఇస్తున్నారని అన్నారు. డయల్ 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసారు. మృతి చెందిన శిశువుతో ఆసుపత్రి ఎదుట నిరసన చేసారు. నిర్లక్ష్యం వహించిన వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేసారు.

### ఎస్సార్ నగర్లోని దుర్గా హాస్టల్లో కట్టెల పొయ్యిపై వంట

హైదరాబాద్ హైదరాబాద్లోని ఎస్సార్ నగర్ ప్రాంతంలోని దుర్గా హాస్టల్లో గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేకపోవడంతో హాస్టల్ సిబ్బంది కట్టెల పొయ్యిపై వంట చేస్తున్నారు. గ్యాస్ సరఫరా లేకపోవడంతో హాస్టల్ యాజమాన్యం తాత్కాలికంగా పాతకాలం తరహాలో కట్టెల పొయ్యిని ఉపయోగిస్తూ వంట నిర్వహిస్తున్నారు.విద్యార్థులకు భోజనం అందించడంలో అంతరాయం రాకుండా ఉండేందుకు సిబ్బంది ఈ విధంగా వంట చేయాల్సి వస్తోంది. పాత కాలంలో ఎలా అయితే కట్టెల పొయ్యిపై వంట చేసేవారో అదే పద్ధతిలో ప్రస్తుతం వంట జరుగుతోంది. గ్యాస్ సిలిండర్లు త్వరగా అందుబాటులోకి వస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుందని హాస్టల్ సిబ్బంది చెబుతున్నారు.

## కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

## ఘనంగా నిర్వహించిన నంద్యాల జిల్లా పోలీసులు....



నంద్యాల జి నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రముఖ కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కవయిత్రి మొల్ల చిత్రపటానికి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి పూలమాల వేసి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ ఆతుకూరి మొల్లమాంబ (కవయిత్రి మొల్ల) 16వ శతాబ్దంలో కడప జిల్లా గోపవరం గ్రామం నందు సామాన్య కుటుంబంలో జన్మించింది.మొదటి మహిళా కవయిత్రిగా స్వతంత్ర రచనలకు మార్గం వేసింది.కవయిత్రి మొల్ల తన అద్భుత ప్రతిభతో 'మొల్ల రామాయణాన్ని' అతి సులువైన పదాలతో అందరికీ అర్థమగురీతిలో తెలుగులో రాసి ముద్దులయ్యేలా చేసింది.ఆమె రాసిన రామాయణం 'మొల్ల రామాయణం'గా ఎంతో ప్రసిద్ధి చెందింది. రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా కూడా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచింది ఎటువంటి రాజపోషణ లేకుండా, కేవలం భక్తితో ఆమె చేసిన సాహిత్య కృషి నేటి తరానికి, ముఖ్యంగా మహిళా సాధికారతకు గొప్ప స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి గారితో పాటు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్, బాబు, ఆర్ ఎస్ ఐ లు ఉమామహేశ్వర్ రెడ్డి ,హర్షవర్ధన్ రెడ్డి ,శ్రీనివాసులు జిల్లా పోలీస్ పరిపాలన విభాగం అధికారులు కృష్ణారెడ్డి,ఖాదర్ వలీ,మరియు సిబ్బంది. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ అధికారులతో

## ఉప ముఖ్యమంత్రి భట్టి సమావేశం



హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ప్రీ-బడ్జెట్ సమావేశాల భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతు సంక్షేమం మరింత బలోపేతం చేయడం, పంట ఉత్పాదకతను పెంచడం, సాగునీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, ఆధునిక వ్యవసాయ విధానాలను విస్తృతంగా అమలు చేయడం వంటి అంశాలపై సమావేశంలో సవివరంగా చర్చించాం. వ్యవసాయ రంగం స్థిరమైన అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు తీసుకోవాల్సిన కీలక చర్యలపై కూడా దృష్టి సారించాం. ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ ఎక్స్ పో ను ప్రారంభించిన ఎంపి చిన్ని

విజయవాడ లబ్బీపేట ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్ లో ఏపీ ఎంఎస్ఎంఈ ఎక్స్ పో - 2026 ను ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), స్థానిక ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్ రావు ప్రారంభించారు. ఎక్స్ పో లో స్టాల్స్ ను పరిశీలించారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని ) మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమలు వృద్ధి చెందేందుకు ప్రభుత్వం చేయూత ఇస్తోంది. ప్రతి ఇంట్లోనూ ఒక పారిశ్రామికవేత్త ఉండాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం. ఎంఎస్ఎంఈ సంస్థల బలోపేతంతోనే అది సాధ్యపడుతుంది. ఈ సంస్థలు బలోపేతం చెందడం ద్వారా యువతకు ఉపాధి కల్పన లభిస్తుంది. ఈ ఎక్స్పో -2026 ను ఏర్పాటు చేసి రాష్ట్రీయ ఉత్పత్తుల ను స్టాల్స్ ద్వారా ప్రదర్శనలో ఉంచటం సంతోషకరమని అన్నారు.

రానున్న కాలంలో జగ్గయ్యపేట, మైలవరం తదితర ప్రాంతాలలో ఎబఎవ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎక్స్పోలు ఏర్పాటు చేసేందుకు సహకరిస్తామని అన్నారు.

ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి ఇంట్లోనూ ఒక పారిశ్రామికవేత్త ఉండాలంటే పరిశ్రమలు వృద్ధి చెందాలి. చిన్న మధ్యతరగతి పరిశ్రమల ద్వారానే క్షేత్రస్థాయిలో ఉపాధి కల్పన పెరుగుతుందని అన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి

## పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలి



కౌతాళం మండల కేంద్రంలో 16వ తేదీ నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కౌతాళం మండల విద్యాశాఖ అధికారి శోభారాణి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఈరేష్ మండల కార్యదర్శి సాయి వర్మ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన పదవ తరగతి పరీక్షల సమయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఎండలు పెరుగుతున్న దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద చల్లని త్రాగునీటి సౌకర్యం కల్పించాలి అలాగే పరీక్షా గదుల్లో విద్యార్థులకు సరిపడా వెలుతురు ఉండాలని, ఫ్యాన్లు తిరిగేలా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కోరారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి.పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని,గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల కోసం పరీక్షా సమయాలకు అనుగుణంగా అదనపు బస్సు సర్వీసులు నడపాలి వారు విజ్ఞప్తి చేశారు.విద్యార్థులకు మెరుగైన సౌకర్యం కల్పించలేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు అనిమేష్ నాయకులు రాము తేజు పాల్గొన్నారు.స్పందించిన మండల విద్యాశాఖ అధికారికౌతాళం మండలంలో 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రతి పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా బెంచీలు కుర్చీలు ఏర్పాటు చేస్తున్నామని, పరీక్ష గదులలో ఫ్యాన్లు లైట్ల తో పాటు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు మరియు పరీక్ష కేంద్రాలలో ప్రథమ చికిత్సల కొరకు సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.



## నాగుపాము కలకలం

మార్కాపురం రైల్వే స్టేషన్ పరిధిలోని మహమ్మద్ నగర్ లో రాత్రి ఓ ఇంట్లో కి నాగుపాము దూరింది. బుసలు కొడుతున్న నాగుపాము ను చూసి ఇంటి వాసులు భయభ్రాంతులై కేకలు వేసింది. కాలనీ వాసులు అటవీశాఖ స్నేక్ క్యాచర్ కు సమాచారం ఇచ్చారు. బుసలు కొడుతున్న నాగుపామును చాకచకంగా పట్టుకొని సీసాలో బంధించారు.

# డ్రైవర్లకు కంటిచూపు ఎంతో కీలకం

## డిఫెన్స్ డ్రైవింగ్కు స్పష్టమైన దృష్టి అవసరం

## బాలనగర్ పోలీస్ స్టేషన్లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ

మహబూబ్ నగర్ బాలనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు మరియు జాతీయ రహదారి 44 మీదుగా ప్రయాణించే భారీ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి మరియు ఈ.సి.జీ పరీక్షల వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని భవాని ఐ కేర్ మరియు విజయ కార్డిక్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు ఎస్పీ ఎన్.బి.రత్నం హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్కు కంటిచూపు స్పష్టంగా ఉండటం అత్యంత ముఖ్యమని, డ్రైవింగ్ సమయంలో ఎదురుగా, పక్కన మరియు వెనుక నుంచి వచ్చే వాహనాలను నిరంతరం గమనిస్తూ అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుందని తెలిపారు. డిఫెన్స్ డ్రైవింగ్లో కంటిచూపు కీలక పాత్ర పోషిస్తుందని, కంటిచూపు మెరుగ్గా ఉంటే ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించగలుగుతారని పేర్కొన్నారు.

అదేవిధంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అలాగే సరైన లైన్ డ్రైవింగ్ పాటించడం వంటి అంశాలపై డ్రైవర్లకు పిపిటి ప్రదర్శన ద్వారా వివరించారు. డ్రైవింగ్ నైపుణ్యాలు మరియు రోడ్డు భద్రత నియమాలపై కూడా వారికి అవగాహన కల్పించారు.

ఈ శిబిరంలో బాలనగర్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు మరియు జాతీయ రహదారి మీదుగా ప్రయాణించే ఇతర భారీ వాహనాల డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు, ఇఅఉ చేయించుకున్నారు.

## మండల కార్యాలయం ముందు బీజేపీ ధర్నా

శేరిలింగంపల్లి నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూమ్ లను ప్రభుత్వం వెంటనే పంపిణీ చేయాలంటూ శేరిలింగంపల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు బిజెపి నాయకులు ధర్నా నిర్వహించారు. బిజెపి అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ధర్నాలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణం కోసం నిధులు విడుదల చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వాపోయారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

## కొండపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో భారీగా డ్రగ్స్ పట్టివేత

ఎన్టీఆర్ జిల్లా, కొండపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో భారీగా డ్రగ్స్‌ను అధికారులు పట్టుకున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు నిర్వహించిన తనిఖీల్లో సుమారు రూ.47 కోట్ల విలువైన 237 కిలోలఅల్ప్రాజోలం స్వాధీనం చేసుకున్నారు. కెమికల్ కంపెనీ పేరుతో డ్రగ్స్ తయారీ జరుగుతోందని సమాచారం అందడంతో డీఆర్ఐ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. అలాగే 800 కిలోల ముడి పదార్థాలు, 2,860 లీటర్ల రసాయనాలను కూడా సీజ్ చేశారు. హైదరాబాద్ నెట్‌వర్క్ ద్వారా ముడి సరుకులు సరఫరా చేసి, తయారైన డ్రగ్స్‌ను వివిధ ప్రాంతాలకు పంపిణీ చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ ఘటనపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## బద్వేల్ టిడిపి ఇన్చార్జి ఇక లాంచనమే.

### డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డికి టిడిపి ఇన్చార్జి ఖాయం?

### ఇంచార్జ్ పదవి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దాదాపు నిర్ణయం



బద్వేలు మాజీ మంత్రి దివంగత వీరారెడ్డి కుటుంబం నుంచి పగ్గాలు పోయినట్లే ?బద్వేలు ఉదయం ప్రతినిధిబద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా డీసీసీబీ చైర్మన్ మంజూరు సూర్యనారాయణ రెడ్డి ఇక లాంచనమే అని చెప్పాలి సూర్యనారాయణ రెడ్డికి బద్వేల్ టిడిపి పగ్గాలు ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. గడచిన ఐదు అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేల్ అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఓడిపోవడం జరిగింది ఇప్పటి బద్వేలు టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ సమన్వయకర్త విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డి నియోజకవర్గంలో పార్టీని నడిపించడంలో చాలావరకు విఫలమయ్యారని అధిష్టానం గుర్తించింది తాజాగా గత శనివారం జరిగిన ముఖ్యమంత్రి సమావేశానికి కడప జిల్లా నుండి అందరూ ఎమ్మెల్యేలు పార్టీ ఇన్చార్జిలు హాజరయ్యారు కానీ బద్వేల్ నుంచి విజయమ్మ రితీష్ రెడ్డిలు హాజరు కాలేదు కారణం వారికి పిలుపు లేకపోవడమే సమావేశం జరుగుతున్న విషయం కూడా వారికి తెలియలేదు విజయమ్మ ఆమె తండ్రి దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి మృతి చెందిన తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించలేకపోయింది ఒకప్పుడు బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉంది వీరారెడ్డి మృతి చెందిన తర్వాత ఆ వైభవం లేకుండా పోయింది 2009 నుంచి బద్వేలు అసెంబ్లీ రిజర్వ్ అయింది రిజర్వ్ అయిన తర్వాత తాజాగా 2024 ఎన్నికల వరకు తెలుగుదేశం పార్టీ ఓడిపోతూనే వస్తుంది 2024ఎన్నికల్లో మాజీ ఇరిగేషన్ అధికారి రోశన్న బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఆయనకు పూర్తి మద్దతు ఇచ్చిన ఫలితం లేకుండా పోయింది 2024 ఎన్నికల్లో కూటమి హావ రాష్ట్రమంతా వీచిన బద్వేల్ లో మాత్రం వైసీపీ అభ్యర్థి విజయం సాధించారు కడప జిల్లాలో వైసిపి పాగా వేయకుండా చూడాలని ముఖ్యమంత్రి గట్టిగా నిర్ణయించారు అందులో భాగంగా బద్వేల్ లో టిడిపి ఇంచార్జ్ మార్పు కోసం ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు తెలిసింది బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు మండలం వేమలూరు గ్రామానికి చెందిన ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ ప్రస్తుత డీసీసీబీ చైర్మన్మంచూరు సూర్య నారాయణ రెడ్డి ని బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా నియమించేందుకు అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం శనివారం జరిగిన కడప జిల్లా పార్టీ ఎమ్మెల్యేల వద్ద బద్వేలు నియోజకవర్గ విషయంపై ప్రత్యేకంగా మాట్లాడినట్లు సమాచారం క ఇది ఇలా ఉండగా సూర్యనారాయణ రెడ్డికి డీసీసీబీ చైర్మన్ పదవి రావడంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు రితీష్ రెడ్డి ప్రమేయం ఏమాత్రం లేదని పార్టీలోని వారు చెపుతుంటారు ప్రస్తుతం పార్టీ సమన్వయకర్త రితీష్ రెడ్డి పార్టీ నడిపించడంలో విఫలమయ్యారని ఆరోపణలు ఉన్నాయి అంతేకాక వైసీపీలోని చాలామందితో ఆయనకు మంచి సంబంధం ఉన్నట్లు అధిష్టానానికి లెక్కలేనన్ని ఫిర్యాదులు అందాయి ఇది కూడా మైనస్ గా మారింది నియోజకవర్గంలోని గ్రూపులు కట్టడి చేయడంలో రితీష్ రెడ్డి విఫలమైనట్లు పార్టీ అధిష్టానం గుర్తించింది అందుకే శనివారం జరిగిన సమావేశానికి విజయమ్మ రెడ్డిలకు రాలేదు.సూర్యనారాయణరెడ్డి విజయమ్మ రితీష్ రెడ్డిలమధ్య గత ఏడు నెలలుగా తగాదాలు ఉన్నాయిరోజురోజుకు ఈ విభేదాలు మరింతగా పెరిగిపోయాయి ఈ నేపథ్యంలో టిడిపి ఇన్చార్జిగా సూర్యనారాయణ రెడ్డికి అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టానం దాదాపుగా ఒక నిర్ణయానికి వచ్చింది. ఇక్కడ ఒక విషయం చెప్పాలి దివంగత మంత్రి వీరారెడ్డి పార్టీకి ఎంతో సేవలందించారు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా చేశారు ఆయన చనిపోయిన తర్వాత ఆ వైభవం ఇప్పుడు లేకుండా పోయింది. బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ వరుసగా ఓడిపోవడం పార్టీ అధిష్టానం చాలా సీరియస్ గా తీసుకుంది. అందులో భాగంగానే పార్టీ ఇన్చార్జి మార్చాలని నిర్ణయించారు. డీసీసీబీ చైర్మన్ మంజూరు సూర్యనారాయణ రెడ్డి కి ఇంచార్జ పగ్గాలు ఇచ్చేందుకు అధిష్టానం దాదాపుగా నిర్ణయించింది మృదు స్వభావి అందర్నీ కలుపుకు వెళ్లే సూర్యనారాయణ రెడ్డి అయితేనే బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీకి న్యాయం జరుగుతుందని అధిష్టానం నిర్ణయించింది ఇంచార్జ్ పగ్గాలు చ చేపట్టేందుకు సూర్యనారాయణ రెడ్డి సుముఖంగా ఉన్నారు.

# సమాజంలో నిర్ణయాత్మక శక్తిగా ఆర్యవైశ్యులు’

## 22న వాసవి మాత పారాయణం

హైదరాబాద్ ఆర్యవైశ్యులు రాజకీయాలను, జయాపజయాలను ప్రభావితం చేయగల నిర్ణయాత్మక శక్తులని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. వారు రాజకీయాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో వాసవి మహాశక్తి మహోత్సవం పేరిట ‘వాసవి మాత పారాయణం’ ఈనెల 22న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్నారు. 21 వేల పైచిలుకు భక్తులతో నిర్వహించే ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఎక్కనుంది. వాసవి మాత పారాయణం కార్యక్రమా నికి సంబంధించిన ముందస్తు పరిచయ కార్యక్రమం బంజారాహిల్స్లోని ఓ హోటల్లో జరిగింది. మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమం లోగో, పోస్టర్లు ఆవిష్కరించారు. ఐఅండ్పీఆర్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక మాట్లాడుతూ.. వాసవి మహాశక్తి మహోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా మాట్లాడుతూ.. 21 వేల మందితో నిర్వహించే సామూహిక పారాయణానికి వైశ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. పారాయణంలో దాదాపు 35 వేల మంది పాల్గొంటారని అంచనా వేస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా టీవీల్లో దాదాపు 25 వేల మందికి పైగా వీక్షకులు పాల్గొంటారని తెలిపారు.

# అడుసు పాలెం జగనన్న లేఅవుట్లో పేదల ఇళ్లపై కాలువ వేటు...

రేణిగుంట అడుసు పాలెం జగనన్న లేఅవుట్లో సాగునీటి కాలువ తవ్వకాలపై నిరసన...
కాలువ తవ్వకం వల్ల సుమారు 43 ఇళ్లు కోల్పోయే ప్రమాదం....
ఇళ్ల స్థలాల పక్కన కాలువ తీయడంపై కాలనీవాసుల తీవ్ర అభ్యంతరం...
జగనన్న లేఅవుట్ మ్యాప్ లో కాలువ ఉందంటూ న రెవెన్యూ సిబ్బంది...
రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని స్థానికుల ఆవేదన?..

రేణిగుంట మార్చి 13 రేణిగుంట మండలం అడుసుపాలెం పరిధిలోని జగనన్న లేఅవుట్లో పేదల కలల ఇళ్లపై సాగునీటి కాలువ వేటు పడనుంది. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన ఈ లేఅవుట్లో ప్రస్తుతం సాగునీటి కాలువ తవ్వకం పనులు స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. లేఅవుట్ మ్యాప్లో కాలువ ఉందని సాకు చూపుతూ అధికారులు చేపడుతున్న ఈ తవ్వకాల వల్ల సుమారు 43 కుటుంబాలు తమ నిలువనీడను కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది.?తమకు కేటాయించిన ఇళ్ల స్థలాల పక్కనే, నిబంధనలకు విరుద్ధంగా కాలువ తీయడంపై కాలనీవాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఏకపక్ష నిర్ణయం వల్ల నిర్మించుకున్న ఇళ్లు దెబ్బతినడమే కాకుండా, రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి, మరోవైపు కాలువ తవ్వకాల పేరుతో వారి ఆశలను చిదిమేయడం సరికాదని స్థానికులు మండిపడుతున్నారు.?ఈ కాలువ పనుల వల్ల తమ ఇళ్లకు పగుళ్లు వచ్చే అవకాశం ఉందని, వర్షాకాలంలో నీరు ఇళ్లలోకి వచ్చే ప్రమాదం ఉందని వారు ఆవేదన చెందుతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, మ్యాప్లో ఉన్న లోపాలను సరిదిద్ది, పేదల ఇళ్లకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు



## తిరుపతిలో ఎస్ ఎస్ సి స్పాట్ వాల్యుయేషన్ కోడింగ్ సిస్టమ్‌పై ప్రాంతీయ స్థాయి అవగాహన సదస్సు....

పది పరీక్షల మూల్యాంకనంలో కోడింగ్ విధానం అత్యంత కీలకం......
?పారదర్శకమైన ఫలితాల కోసం కోడింగ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి...
ఆర్జేడీ శ్యామ్యూల్....డీఈఓ కేవీఎన్ కుమార్...




తిరుపతి మార్చి 13. తిరుపతి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నందు ఎస్ ఎస్ సి ఏ పీ ఓ ఎస్ ఎస్ పబ్లిక్ పరీక్షలు ? మార్చి 2026 సందర్భంగా స్పాట్ వాల్యుయేషన్ క్యాంప్‌కు సంబంధించిన జోన్ ?4 ప్రాంతీయ స్థాయి ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్యామూల్ , తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ , సత్యసాయి జిల్లా విద్యాశాఖాధికారి కృష్ణప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్యామ్యూల్ మాట్లాడుతూ, ఎస్ఎస్సి స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియలో అమలు చేసే కోడింగ్ సిస్టమ్ అత్యంత కీలకమైనదని తెలిపారు. కోడింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి కోడింగ్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పరీక్షల మూల్యాంకనం పారదర్శకంగా, సమర్థవంతంగా జరిగేలా అధికారులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ, స్పాట్ వాల్యుయేషన్‌లో కోడింగ్ సిస్టమ్ సరిగ్గా అమలు కావడం విద్యార్థుల ఫలితాల ఖచ్చితత్వానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కోడింగ్ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి, నిర్దేశిత విధానాలను కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి ఎనిమిది జిల్లాల నుండి వచ్చిన కోడింగ్ సిబ్బంది హాజరై స్పాట్ వాల్యుయేషన్ విధానాలు, జాగ్రత్తలు మరియు మెళుకువలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ (పబ్లిక్ ఎగ్జామ్స్) సుధ ,డి వై ఈ ఓ లు, తదితర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన అంశాలను సమగ్ర సి ఎం ఓ సురేష్ మరియు వేణుగోపాల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి తెలియజేసి రిసోర్స్ పర్సన్ లుగా వ్యవహరించారు.

# జూనియర్ డాక్టర్ ఆత్మహత్యాయత్నం

నెల్లూరు మెడికల్ కాలేజీలో పీజీ సెకండ్ ఇయర్ చదువుతున్న గుంటూరుకు చెందిన ఓ జూనియర్ డాక్టర్ వ్యక్తిగత కారణాలతో అధిక మోతాదులో టాబ్లెట్లు తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను వెంటనే జీజీహెచ్ క్యాజువాలిటీకి తరలించి చికిత్స అందిస్తున్నారు. ‘నా చావుకు ఎవరూ కారణం కాదు. నా అన్‌స్టేబుల్ మైండ్ తో బతకలేకపోతున్నా. సారీ మా, సారీ పృథ్వీ, సారీ గీతా లక్ష్మి మేడం’ అని రాసిన నోట్ లభించినట్లు ప్రిన్సిపల్ రాజేశ్వరి తెలిపారు. ఈ ఘటన సంచలనం సృష్టించింది.

## శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి మురుగన్

తిరుమల కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి మురుగన్ నేడు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. సతీసమేతంగా విచ్చేసిన ఆయనకు టిటిడి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు.

# జీవితాన్ని తగ్గించే 18 చెడు అలవాట్లు

**డాక్టర్. వి. శ్రావణ్ కుమార్ మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ**

**కోహెడ సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామ నివాసి డాక్టర్.వి.శ్రావణ్ కుమార్ మెడి కేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ మాట్లాడుతూ మన ఆరోగ్యం మరియు ఆయుష్షు మన జీవనశైలిపై చాలా వరకు ఆధారపడి ఉంటుంది.చిన్నగా కనిపించే కొన్ని చెడు అలవాట్లు క్రమంగా మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి.వాటిని ఎక్కువ కాలం కొనసాగిస్తే గుండె, మెదడు, జీర్ణక్రియ వంటి అనేక అవయవాలపై ప్రభావం పడుతుంది.అందుకే ఆరోగ్యానికి హానికరమైన అలవాట్లను ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యం: వాటిని మార్చుకోవడం ద్వారా మన జీవితం ఆరోగ్యంగా మరియు దీర్ఘకాలం కొనసాగుతుంది.ఇప్పుడు జీవితాన్ని తగ్గించే కొన్ని ముఖ్యమైన అలవాట్ల గురించి తెలుసుకుందాం:**



రోజూ 6 గంటల కంటే తక్కువ నిద్రపోవడం:రోజుకు సరిపడా నిద్ర లేకపోతే శరీరం అలసటకు గురవుతుంది.మెదడు విశ్రాంతి పొందకపోవడం వల్ల ఆలోచనా శక్తి తగ్గుతుంది.ఇది గుండె జబ్బులు మరియు రక్తపోటు ప్రమాదాన్ని పెంచుతుంది.హార్మోన్ల అసమతుల్యత కూడా కలుగుతుంది.రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది.దీని వల్ల చిన్న చిన్న వ్యాధులు కూడా త్వరగా వస్తాయి.ప్రతి రోజు కనీసం 7-8 గంటలు నిద్రపోవడం అవసరం.ప్రతిరోజూ జంక్ ఫుడ్ తినడం:జంక్ ఫుడ్‌లో అధిక కొవ్వు, ఉప్పు మరియు చక్కెర ఉంటుంది.ఇవి శరీరంలో కొవ్వును పెంచి ఊబకాయం కలిగిస్తాయి.గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.జీర్ణక్రియ కూడా సరిగా ఉండదు.విటమిన్లు మరియు పోషకాలు శరీరానికి తక్కువగా అందుతాయి.దీని వల్ల శక్తి తగ్గుతుంది.ఇంట్లో తయారైన ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం మంచిది అని.. డాక్టర్. వి. శ్రావణ్ కుమార్ మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ అన్నారు.చిన్న విషయాలకు ఎక్కువగా ఆందోళన చెందడం:చిన్న విషయాలను కూడా పెద్ద సమస్యలుగా భావించడం ఒత్తిడిని పెంచుతుంది,మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది,రక్తపోటు పెరిగే అవకాశం ఉంటుంది,నిద్రలేమి సమస్య కూడా వస్తుంది,మనసు ఎప్పుడూ ప్రశాంతంగా ఉండదు.శరీరంలో హార్మోన్ల సమతుల్యత కూడా మారుతుంది.సానుకూల ఆలోచనలు అలవాటు చేసుకోవాలి.ధూమపానం చేయడం:సిగరెట్ లేదా ఇతర ధూమపానం అలవాట్లు ఊపిరితిత్తులను తీవ్రంగా దెబ్బతీస్తాయి,ఫెపుసు క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.గుండె సంబంధిత వ్యాధులు కూడా రావచ్చు.రక్తప్రసరణ సరిగా జరగదు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలుగుతాయి. ఇది జీవితకాలాన్ని తగ్గిస్తుంది.ధూమపానం పూర్తిగా మానడం అత్యంత మంచిది.అధికంగా మద్యం సేవించడం:మద్యం ఎక్కువగా తాగడం కాలేయాన్ని దెబ్బతీస్తుంది,లివర్ సిరోసిస్ వంటి వ్యాధులు రావచ్చు.గుండె మరియు మెదడుపై కూడా ప్రభావం పడుతుంది. మనసు మరియు ప్రవర్తనలో మార్పులు వస్తాయి.శరీరానికి అవసరమైన పోషకాలు తగ్గుతాయి.ఇది అనేక ప్రమాదాలకు దారితీస్తుంది.మద్యం సేవించడం తగ్గించడం లేదా పూర్తిగా మానడం మంచిది.కోపాన్ని ఎక్కువగా పట్టుకోవడం:ఎప్పుడూ కోపంగా ఉండడం ఆరోగ్యానికి హానికరం.ఇది రక్తపోటును పెంచుతుంది,మనసులో ఒత్తిడి పెరుగుతుంది.సంబంధాలు కూడా దెబ్బతింటాయి.గుండెపై కూడా ప్రభావం పడుతుంది,మనసు ప్రశాంతంగా ఉండదు,క్షమించడం నేర్చుకోవడం ఆరోగ్యానికి మంచిది.ఎక్కువసేపు కూర్చోవడం: రోజంతా కూర్చునే అలవాటు శరీరానికి మంచిది కాదు.ఇది ఊబకాయం ప్రమాదాన్ని పెంచుతుంది.రక్తప్రసరణ సరిగా జరగదు.గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది.కాళ్లలో నొప్పి మరియు వెన్నునొప్పి వస్తాయి.శక్తి తగ్గిపోతుంది.ప్రతి గంటకు కొంతసేపు నడవడం మంచిది.ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయడం:నియమిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరం.అవి వ్యాధులను ముందుగానే గుర్తించడానికి సహాయపడతాయి.పరీక్షలు చేయించుకోకపోతే సమస్యలు ఆలస్యంగా తెలుస్తాయి.ఇది చికిత్సను కష్టతరం చేస్తుంది.డయాబెటిస్, బీపీ వంటి వ్యాధులు దాచుకుని ఉండవచ్చు.సమయానికి పరీక్షలు చేయించుకుంటే ప్రమాదం తగ్గుతుంది.ప్రతి సంవత్సరం కనీసం ఒకసారి పరీక్షలు చేయించాలి.ఆకలి లేకపోయినా ఎక్కువగా తినడం:అవసరం లేకపోయినా తినడం శరీరానికి హానికరం. ఇది ఊబకాయం సమస్యకు దారితీస్తుంది.జీర్ణక్రియపై కూడా ప్రభావం పడుతుంది.చక్కెర మరియు కొవ్వు స్థాయిలు పెరుగుతాయి.గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.ఆహారం నియంత్రణ చాలా ముఖ్యం.ఆకలి ఉన్నప్పుడు మాత్రమే తినాలి.మానసిక ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం:మనసు ఆరోగ్యంగా ఉండటం కూడా చాలా ముఖ్యం.ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదు.ఇవి శరీర ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతాయి.నిద్రలేమి సమస్యలు వస్తాయి.జీవితంపై ఆసక్తి తగ్గిపోతుంది.సమయానికి సహాయం తీసుకోవడం అవసరం.ధ్యానం మరియు వ్యాయామం సహాయపడతాయి.రోజంతా నీరు తక్కువగా తాగడం:శరీరానికి సరిపడా నీరు అవసరం.నీరు తక్కువగా తాగితే డీహైడ్రేషన్ వస్తుంది.శక్తి తగ్గిపోతుంది.జీర్ణక్రియ సరిగా ఉండదు.చర్మం పొడిగా మారుతుంది.కిడ్నీలపై కూడా ప్రభావం పడుతుంది.రోజుకు సరిపడా నీరు తాగాలి.చెడు వ్యక్తులతో ఎక్కువ సమయం గడపడం:నెగటివ్ ఆలోచనలు ఉన్న వ్యక్తులతో ఉండటం మనసుపై ప్రభావం చూపుతుంది.మనలో కూడా నిరుత్సాహం పెరుగుతుంది.ఆత్మవిశ్వాసం తగ్గిపోతుంది. ఒత్తిడి పెరుగుతుంది.జీవితంపై దృష్టి మారుతుంది.సానుకూల వ్యక్తులతో ఉండటం మంచిది.అది మనసుకు ఆనందాన్ని ఇస్తుంది.దీర్ఘకాల నొప్పులను పట్టించుకోకపోవడం:శరీరంలో నొప్పి ఎక్కువకాలం ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు,అది పెద్ద వ్యాధికి సంకేతం కావచ్చు.ముందుగా గుర్తిస్తే చికిత్స సులభం.ఆలస్యం చేస్తే సమస్య పెరుగుతుంది.జీవనశైలిపై కూడా ప్రభావం పడుతుంది.వైద్యుడిని సంప్రదించడం అవసరం.సమయానికి చికిత్స తీసుకోవాలి.తప్పు కూర్చునే విధానం:తప్పు భంగిమలో కూర్చోవడం వెన్నునొప్పికి కారణం అవుతుంది.మెడ మరియు భుజాలకు ఒత్తిడి పెరుగుతుంది.దీర్ఘకాలంలో వెన్నెముకపై ప్రభావం పడుతుంది.శరీర నిర్మాణం కూడా మారుతుంది.శరీరం త్వరగా అలసిపోతుంది.సరైన భంగిమలో కూర్చోవడం అవసరం.ఇది ఆరోగ్యాన్ని కాపాడుతుంది.విశ్రాంతి లేకుండా ఎక్కువగా పని చేయడం:శరీరానికి విశ్రాంతి అవసరం..ఎక్కువ పని ఒత్తిడిని పెంచుతుంది.మెదడు అలసిపోతుంది.నిద్రలేమి సమస్యలు వస్తాయి.గుండెపై కూడా ప్రభావం పడుతుంది.పని మరియు విశ్రాంతి మధ్య సమతుల్యత అవసరం.అప్పుడే ఆరోగ్యం కాపాడబడుతుంది.కాలుష్యానికి ఎక్కువగా గురవడం:కాలుష్యమైన గాలి ఆరోగ్యానికి ప్రమాదకరం.ఇది ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుంది.శ్వాసకోశ సమస్యలు వస్తాయి.అలర్జీలు పెరుగుతాయి.దీర్ఘకాలంలో తీవ్రమైన వ్యాధులు రావచ్చు.అవసరమైనప్పుడు మాస్క్ ఉపయోగించాలి.శుభ్రమైన వాతావరణంలో ఉండటం మంచిది.వ్యాయామం చేయకపోవడం:వ్యాయామం చేయకపోతే శరీరం బలహీనపడుతుంది. ఊబకాయం పెరుగుతుంది.గుండె ఆరోగ్యం దెబ్బతింటుంది.శక్తి తగ్గిపోతుంది.మనసు కూడా అలసిపోతుంది.రోజుకు కనీసం కొంతసేపు వ్యాయామం అవసరం..ఇది శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.సంతులిత ఆహారం తీసుకోకపోవడం:సంతులిత ఆహారం ఆరోగ్యానికి చాలా అవసరం. పోషకాలు తక్కువగా తీసుకుంటే శరీరం బలహీనపడుతుంది.విటమిన్ లోపాలు వస్తాయి. రోగనిరోధక శక్తి తగ్గుతుంది.శక్తి తగ్గిపోతుంది.పండ్లు, కూరగాయలు, ధాన్యాలు తీసుకోవాలి.అప్పుడే ఆరోగ్యం బలంగా ఉంటుంది.మన జీవనశైలిలో ఉన్న చిన్న చిన్న చెడు అలవాట్లు కూడా ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి.వాటిని గుర్తించి మార్చుకోవడం చాలా అవసరం..ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచుకుంటే జీవితకాలం పెరుగుతుంది..సమతులిత ఆహారం, వ్యాయామం మరియు మంచి నిద్ర ఆరోగ్యానికి కీలకం.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది..ఇప్పటి నుంచే మంచి అలవాట్లను ప్రారంభించండి. అప్పుడు ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన జీవితం సాధ్యమవుతుంది.. డాక్టర్. వి. శ్రావణ్ కుమార్ మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ తెలిపారు.

## ముగ్గురు మైనర్ బాలికలపై లైంగిక దాడి

## మైనర్ బాలుడి కీచకం

నాగర్ కర్నూలు ప్రేమ పేరుతో పలువురు మైనర్ బాలికలను మోసం చేసి అఘాయిత్యాలకు ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి పాల్పడ్డాడు. అఘాయిత్యాలను ఫోన్లో చిత్రీకరణ.. డబ్బు ఇవ్వాలని లేదంటే ఆ దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తానని, వారి తల్లిదండ్రులకు కూడా పంపిస్తానని బెదిరింపులకు గురి చేసారు. కొత్తపల్లి, నాగర్ కర్నూల్, వనపర్తికి చెందిన ముగ్గురు తోటి ఇంటర్ బాలికలను ప్రేమ పేరుతో కీచకుడు లోబర్చుకున్నాడు. ఓ మైనర్ బాలిక గర్భం దాల్చగా.. కొల్లాపూర్లోని సాయి కృప ఆసుపత్రిలో ఆమెకు అబార్షన్ చేయించారు.

ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగింది. విద్యార్థి ఆగడాలను భరించలేక బాధితుల్లో ఓ విద్యార్థిని తన తల్లిదండ్రులు, బంధువులకు చెప్పుకొని ఏడ్వడంతో విషయం బైటకి పొక్కింది. బాధితురాలి తల్లిదండ్రులు ఆ బాలుడిని కొట్టి.. అతడి నుంచి ఫోన్ లాక్కుని, అనంతరం అతడిని, ఫోనును పోలీసులకు అప్పగించారు.

పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి.. జువెనైల్ హోంకు తరలించారు. కొల్లాపూర్లోని సాయి కృప ఆసుపత్రికి చెందిన ఇద్దరు వైద్యులు, ఓ నర్సును రిమాండ్ కు పంపారు.

# విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 13 :** విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో, నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి భోజనశాల, వంటశాల,అత్యవసర సామాగ్రి నిల్వలు,విద్యార్థుల హాజరు పట్టిక,పాఠశాల పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు తీసుకుంటుందని,ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు,విద్యుత్,త్రాగునీరు, విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య ఈ సంవత్సరం 3 శాతం పెంపొందిందని,మరింత పెంపొందించేలా ఉపాధ్యాయులకు కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు.



మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ తో కలిసి పరిశీలించారు. కార్యక్రమం అమలుపై గ్రామపంచాయతీ సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీ మేయర్/చైర్ పర్సన్ లు, డిప్యూటీ మేయర్/ వైస్ చైర్ పర్సన్ లు,కార్పొరేటర్లు/ కౌన్సిలర్లకు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు.జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల పాటు గ్రామ,మండల,నియోజకవర్గ, జిల్లా,రాష్ట్రస్థాయి లలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ తదితర అంశాలపై కార్యాచరణ, సమాజ హిత అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. సామాజిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, కార్యక్రమంలో భాగంగా 2,3 వార్డులలో 3,4 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను భాగస్వామ్యులను చేయాలని తెలిపారు.పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ నిరంతరాయంగా కొనసాగించాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన భూసేకరణకు సంబంధించి అందిన దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు.అభివృద్ధిలో భాగంగా భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన 63,163జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని దేవులవాడ, మందమర్రి,తిమ్మాపూర్,కోటపల్లి ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల అధికారులు ఉపాధ్యాయులు, 14వ డివిజన్ కార్పొరేటర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల కొరకు ఇన్విజిలేటర్స్ కి మీటింగ్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 13(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి విద్యాధికారి ప్రత్యేక సమావేశంలో14 03 26 నుండి 10వ తరగతి పరీక్షల కొరకు సిఎస్ మరియు డివోలతో అదేవిధంగా మీటింగు ఏర్పాటు చేసినట్టు మండల విద్యాధికారి అశోక్ తెలిపారు రెండు సెంటర్లకు సంబంధించి జడ్.పి.హెచ్.ఎస్ మర్పల్లి సెంటర్లో 240 మంది విద్యార్థులు ఉన్నట్టు అదేవిధంగా జడ్.పి.హెచ్.ఎస్ మర్పల్లి ఉర్దూ మీడియం సెంటర్లో 211 మంది విద్యార్థులు ఉన్నట్టు మొత్తం మర్పల్లి మండలంలో రేపు జరగబోయే పదవ తరగతి పరీక్షలకు 451 మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారని వారికి కావలసినటువంటి ఏర్పాట్లు అన్ని పూర్తి చేసినట్టు మండల విద్యాధికారి బి అశోక్ తెలుపడం జరిగింది విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణం లో సమయానికి వచ్చి పరీక్షలు రావలసిందిగా కోరడమైనది పరీక్షకు వచ్చేటప్పుడు మీ యొక్క హాల్ టికెట్ గాని యాడ్ గాని స్కేల్ గాని పెన్నులు గాని సంబంధించినటువంటి సామాగ్రిని తీసుకొని రావలసిందిగా కోరడమైనది అదేవిధంగా అదేవిధంగా విద్యార్థులు ఎవరు కూడా వాచి పెట్టుకొని రాకూడదు అదేవిధంగా సెల్ ఫోన్స్ కూడా ఎవరు తీసుకొని రాకూడదని తెలపడం జరిగింది ఇన్విజిలేటర్స్ కూడా ఫోన్స్ గాని వాచికాని తీసుకొని రాకూడదు అని సూచించడం జరిగింది . ఈ యొక్క నియమాలు తప్పకుండా పాటించాలని ఇన్విజిలేటర్స్ అందరికీ సి ఎస్ డి వో లకు ఎంఈఓ సూచించడం జరిగింది



## తెలంగాణ జిల్లాలకు మహర్దశ

నల్గోండ, మార్చి 13, తెలంగాణ జిల్లాలకు మహర్దశ పట్టనుంది. ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటి చుట్టూ రింగు రోడ్లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కేంద్రాల్లోకి భారీ వాహనాలు వెళ్లకుండా నియంత్రించడంతో పాటు సరకు రవాణా వాహనాలు వేగంగా వెళ్లేందుకు రింగు రోడ్లు ఉపయోగపడతాయని చెప్పారు. రోడ్లు ? భవనాల శాఖ పురోగతిపై సీఎం రేవంత్ ) సంబంధింత మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఇప్పటికే ఆయా జిల్లా కేంద్రాలకు సమీపంలో రోడ్లు ఉంటే వాటిని అనుసంధానించి రింగ్ రోడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతీయ రహదారులకు రింగు రోడ్లను అనుసంధానించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ - విజయవాడ ఎక్స్ప్రెస్ వే నుంచి నాగార్జునసాగర్ చేరేందుకు గ్రీన్ఫీల్డ్ రహదారి నిర్మాణంపైనా అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఆర్వోబీలు, ఆర్యూబీల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, అవసరమైన నూతన ఆర్వోబీలు, ఆర్యూబీల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బోధనాసుపత్రులు, ఇతర పెద్దాసుపత్రుల నిర్మాణలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇక ప్రభుత్వ శాఖలు ఇకనుంచి తప్పనిసరిగా ఎలక్ట్రిక్ వాహనాలను మాత్రమే కొనుగోలు చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. కాలుష్య రహిత రవాణా వ్యవస్థ లక్ష్యంగా పని చేయాలని చెప్పారు. కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని ప్రభుత్వ శాఖలు అద్దెకు తీసుకునే వాహనాలు సైతం ఈవీలే ఉండాలని తెలిపారు. రవాణా శాఖలోని మాన్యువల్ విధానాలకు స్వస్తి చెప్పాలని, మొత్తం ఆన్లైన్లోనే కార్యకలాపాలు కొనసాగించాలని ఆదేశించారు. రవాణా శాఖపై మంత్రి పొన్నంతో కలిసి సమీక్ష నిర్వహించిన సీఎం.. ఆర్టీవో కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడానికి వీల్లేదన్నారు.వెంటనే సొంత భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బీర్ల ఐలయ్య దంపతులు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 13** బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బిర్లా ఫౌండేషన్ చైర్పర్సన్ బిర్లా అనిత గ్రామ ప్రజలు భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బీర్ల అనిత దంపతులు స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారి ఆశీస్సులు పొందారు రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆలేరు నియోజకవర్గంలో అన్నిగ్రామాల ప్రజలు సంతోషంగా ఉండాలని అన్ని గ్రామాలలో శాంతి సౌభాగ్యం నెలకొనాలని స్వామివారిని వేడుకున్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాలలో ఐక్యతను సాంప్రదాయము మరింత బలపరుస్తాయని అన్నారు భక్తి భావంతో నిర్వహించే దేవాలయ ఉత్సవాలు ప్రజల్లో సత్సంకల్పాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు గ్రామ దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఆన్లైన్ బెట్టింగ్ ద్వారా మోసాలకు పాల్పడిన నిందితుల అరెస్ట్.
## ఫోన్పే, పేటీఎం ద్వారా రూ.18 లక్షలకు పైగా మోసం.
## రూరల్ సీఐ శ్రీనివాస్




**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ రూరల్ మార్చి -13** వేములవాడ రూరల్ సిఐ తెలిపిన ప్రకారం గంగాధర మండలం ఓద్యారం గ్రామానికి చెందిన సత్పది సాయితరుణ్ (27 )స్వగ్రామంలోని వెంకటేశ్వర దేవాలయంలో పూజారిగా పని చేస్తూ ఆన్లైన్ బెట్టింగ్లకు అలవాటు పడ్డాడు. బెట్టింగ్లో భారీగా డబ్బులు కోల్పోవడంతో, మళ్లీ బెట్టింగ్ ఆడేందుకు సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు.అందులో భాగంగా వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన చెన్నమాధవుని రామరాజు (రిటైర్డ్ ఎంఈఓ) ప్రతిరోజు వాకింగ్ కోసం ఓద్యారం గ్రామానికి వచ్చేవాడు.ఈ పరిచయాన్ని ఉపయోగించుకున్న సాయితరుణ్, రామరాజుతో స్నేహం పెంచుకుని అతని దగ్గర డబ్బులు కాజేయాలనుకొని, ఒకరోజు రామరాజు ఇంటికి వెళ్లి,అతని మొబైల్లో ఫోన్ పే, పేటీఎం అప్లికేషన్లు సరిగా పనిచేయడం లేదని చెప్పి కొత్త పిన్ నంబర్లు సెట్ చేస్తానని నమ్మబలికాడు.తనకు గుర్తుండేలా పిన్ నంబర్లు మార్చడు.ఆతరువాత రామరాజు తిరుపతికి దర్శనానికి వెళ్లాలని చెప్పడంతో, దర్శన టికెట్లు , ట్రైన్ టికెట్లు బుక్ చేస్తానని నమ్మించి అతని మొబైల్ తీసుకున్నాడు. అలా రామరాజుకు తెలియకుండా అతని ఫోన్ పే పేటీఎం ద్వారా విడతల వారీగా మొత్తం రూ.18,46,885/- ను ఇల్లంతకుంట మండలం నరసక్కపేట గ్రామానికి చెందిన ధామేర హరీష్ ఖాతాకు ట్రాన్స్ఫర్ చేశాడు.తర్వాత ఆ డబ్బులను హరీష్ ద్వారా క్రిక్ బెట్99 అనే బెట్టింగ్ యాప్లో సాయితరుణ్ ఐడీలకు ట్రాన్స్ఫర్ చేయించి బెట్టింగ్ ఆడాడు.ఇందుకు ప్రతిగా హరీష్కు కమిషన్ రూపంలో దాదాపు రూ.1 లక్ష ఇచ్చాడు. అయితే ఆ మొత్తం డబ్బు కూడా బెట్టింగ్లో పోయింది.రామరాజు టికెట్ల గురించి అడిగినప్పుడల్లా సాయితరుణ్ వివిధ కారణాలు చెబుతూ తప్పించుకుంటూ వచ్చాడు. చివరకు మోసపోయానని గ్రహించిన రామరాజు బోయినపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీనిపై బోయినపల్లి ఎస్సై రమాకాంత్ కేసు నమోదు చేశారు.తదుపరి వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేపట్టారు, ఈ క్రమంలో నిందితుడు కొంతకాలం ఉత్తరప్రదేశ్లోని దేవాలయాలకు వెళ్లి అక్కడే ఉండి, తరువాత తిరిగి ఓద్యారం వచ్చి హరీష్ను ఫోన్ చేసి వెంకట్రావుపల్లి గ్రామంలోని రాజన్న హోటల్ వద్దకు రమ్మనగా సాంకేతికత ఆధారంగా వేములవాడ రూరల్ సీఐ సాయి తరుణ్, హరీష్ లను అరెస్ట్ చెసి వారి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లు , నగదు 80,000 నగదు స్వాధీన పర్చుకొని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఫోన్పే, పేటీఎం వంటి డిజిటల్ లావాదేవీలకు సంబంధించిన పిన్ నంబర్లు, ఓటీపీలు, వ్యక్తిగత వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని వారు సూచించారుు

# ఆధునిక వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై అందిస్తున్నట్లు
## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా తెలిపారు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 13 (విప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించి, ఆర్థికంగా బలోపేతం కావాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం, ఉద్యాన యాంత్రికరణ పథకం ద్వారా, ఆధునిక వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై, అందిస్తూన్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ, తెలిపారు, ప్రజాపాలన - ప్రగతి, ప్రణాళిక కార్యక్రమంలో గురువారం కలెక్టరేట్ సముదాయ ఆవరణలో, ఉద్యాన యాంత్రికరణ పథకం ద్వారా, రైతులకు మినీ ట్రాక్టర్లను, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ముగ్గురు ఎస్సీ, ఎస్టీ, రైతులకు,రూ, 4.9, లక్షల విలువగల 20 హెచ్ పి కెపాసిటీ, మినీ ట్రాక్టర్ ను 60% సబ్సిడీతో అందజేశారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వ్యవసాయం మరియు ఉద్యాన రంగాల అభివృద్ధికి, యాంత్రికరణ ఎంతో అవసరమని పేర్కొన్నారు, చిన్న సన్న కారు రైతులు, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేందుకు, ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను, అమలు చేస్తోందని తెలిపారు, రైతులు ఆధునిక పద్ధతులు, యంత్రాలను వినియోగించి, సాగు ఖర్చును తగ్గించుకోవడంతో, ఉత్పాదకను పెంచుకోవాలని సూచించారు, రైతుల ఆర్థిక అభివృద్ధి, ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, రైతులకు అండగా ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుందని, మంత్రి అన్నారు, ఈ కార్యక్రమంలో, వైద్య ఆరోగ్య కార్యదర్శి, క్రిస్టినా జెడ్ చోగుశీతూ, జిల్లా కలెక్టర్ పి, ప్రావీణ్య , జిల్లా ఉద్యాన శాఖ అధికారి, సోమేశ్వరరావు, డి ఆర్ డి ఓ, జ్యోతి, తదితర జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు



## మిర్చి తోటలలో పనిచేస్తున్న బాల కార్మికులు చతిస్గడ్ నుంచి పనికి వచ్చినట్లు నిర్ధారణ పట్టించుకోని అధికారులు



**ప్రజాబలం ప్రతినిధి ములుగు జిల్లా 13 03 2026**ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో చతిస్గడ్ నుంచి వలస వచ్చిన గుత్తి కోయ గుడారాలకు చెందిన చిన్నారులు చదువులను విడిచిపెట్టి తన కుటుంబ పోషణలో భాగంగా చిన్నతనం నుంచి కష్టపడుతూ కుటుంబాన్ని పోషిస్తున్న బాల కార్మికులు ఎందరో మన కళ్ళ ముందు కనబడుతున్న పట్టించుకోని ప్రభుత్వాలు. చదువుకొనే వయసు నుంచి కష్టపడుతూ కడుపు నింపుకోవడానికి తన శక్తినంత ధారపోస్తున్న పరిస్థితి మన కళ్ల ముందు కనబడుతుంది ప్రభుత్వాల మారిన నాయకులు మారిన ప్రధాన మంత్రులు మారిన చిన్నారుల బ్రతుకులు వారి కుటుంబాలకు వెలుగు నింపలేని పరిస్థితి భారతదేశంలో కనబడుతుంది ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలతో బాల కార్మికుల నిర్మూలన అని చెప్పి కోట్ల రూపాయలు విడుదల చేస్తున్న మారుమూల గిరిజన ప్రాంతాల జీవన విధానం మారడం లేదు తక్షణమే బాల కార్మికుల నిర్మూలన జరిపి ఇలాంటి వారిని పనులలో పెట్టుకుంటే వారికి చెట్టు ఎత్తి చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని బాలలకు మంచిని విద్యను అందించి వారి జీవన కాదు నేను మెరుగుపరచాలని కోరుకుంటున్నాను

## 99 రోజుల ప్రజా ప్రణాళిక ప్రగతి పాలన భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆకస్మిక తనిఖీలు



**ములుగు జిల్లా ప్రజాబలం దినపత్రిక 13 03 2026**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా ప్రణాళిక ప్రగతి పాలనలో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు గోవిందరావుపేట మండలంలోని పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉన్నారా లేరా దానిపై పేషెంట్ల తో అడిగి తీసుకున్నారు

ఆసుపత్రికి వచ్చిన వారితో ఏలా ప్రవర్తిస్తున్నారని రోగులకు అన్ని మందులు అందుబాటులో ఉండే విధంగా వేసవికాలం ఎండలు అధికంగా ఉండడంతో



వడదెబ్బకు గురై ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లకు అన్ని విధాలుగా మందులు ఉండే విధంగా చూడాలని వైద్యులకు సూచించారు

అలాగే తాడ్వాయి మండలంలోని కొత్తూరు అంగన్వాడి సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసి గర్భిణులకు పిల్లలకు అందించే పౌష్టికర మైన ఆహారం గుడ్లు పాలు గురించి అడిగి తెలుసుకున్నారు చిన్న పిల్లలకు గర్భిణులకు ప్రతిరోజు గుడ్లు పాలు వేసవి కాలం కావడంతో మంచివి చూసి పాలను గ్రుడ్లు తల్లులకు పిల్లలకు అందించాలని కోరారు

## 14 నుంచి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నిరోధక HPV టీకా



**ప్రజాబలం ప్రతినిధి ములుగు జిల్లా 13 03 2026**కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏటుర్ నా గారం నందు ఈరోజు జిల్లా శిశు ఆరోగ్యము మరియు వ్యాధి నిరోధక టీకాల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. నాగ అన్వేష్ గర్భాశయ క్యాన్సర్ నిరోధక హెచ్. పి.వి వ్యాక్సిన్ సామాజిక ఆరోగ్య కేంద్రం ఏటూరు నాగారం నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగ అన్వేష్ మాట్లాడుతూ, గర్భాశయ క్యాన్సర్ ను నిరోధించడానికి HPV వ్యాక్సిన్ తీసుకోవాలని, ఈ వ్యాక్సిన్ 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాలు పడినవారు అనగా 1-2-2011 , నుండి 2-3-2012 మధ్యగల పుట్టిన రోజు బాలికలు వ్యాక్సిన్ తీసుకోవడానికి అర్హులని, ఈ వ్యాక్సిన్ 100% సురక్షితమని, దీనివలన ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ ఉండదని, ఒకరికి ఒక డోసు మాత్రమే అని ,బ్రేక్ఫాస్ట్ తిన్న తర్వాతనే వ్యాక్సిన్ వేసుకోవాలని, ఇది తల్లిదండ్రుల సమ్మతం తోనే వ్యాక్సిన్ ఇస్తామని, తల్లితండ్రులు తమ పిల్లలకు HPV వ్యాక్సిన్ ఇప్పించి గర్భాశయ క్యాన్సర్ ను రాకుండా చేయాలని డాక్టర్ నాగ అన్వేష్ పిలుపునిచ్చారు. అనంతరం ఏటూరు నాగారం లోని KGVB పాఠశాలలో బాలికలకు HVPవ్యాక్సిన్ ప్రయోజనాలను అపోహల మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుష్మ డెమో సంపత్ వై నాగదేవి జి పద్మావతి హెడ్ నర్సులు జి పద్మావతి స్టాఫ్ నర్స్ సౌజన్య కే జీ వీ బీ స్కూల్ ప్రిన్సిపాల్ మది అరుణ vccm దివ్య ANM స్వరూప ఆరోగ్య కార్యకర్త భాగ్య అంశా కార్యకర్త స్వరూప మొదలగువారు పాల్గొన్నారు.

## చందానగర్లో 'అను ఫర్నిచర్'లో భారీ అగ్ని ప్రమాదం

రంగారెడ్డి చందానగర్లోని అను ఫర్నిచర్ షాపులో గురువారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. షాపులో ఒక్కసారిగా మంటలు ఎగసిపడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ప్రాథమిక సమాచారం ప్రకారం షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. షాపులో ఉన్న ఫర్నిచర్ సామగ్రి మంటల్లో కాలిపోవడంతో భారీ నష్టం జరిగినట్లు తెలుస్తోంది.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

## రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రినీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి







**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 13** రాజపేట మండలం కేంద్రంలో ప్రభుత్వ పి హెచ్ సి ఆసుపత్రి సందర్శించి ఆసుపత్రి లో ఓపి ఎంత మంది వస్తున్నారు వచ్చిన వాళ్ల వివరాలు ఆన్లైన్ లో రిజిస్టర్ చేయాలి రోగుల కు చెకప్ తర్వాత ఏం ట్రీట్మెంట్ ఇచ్చారు ఏం మెడిసిన్ ఇచ్చారు అది కూడా రిజిస్టర్ చేయాలి అన్నారు. ఆసుపత్రి లో ల్యాబ్ మెడికల్ లేబర్ రూమ్ చెక్ తనిఖీ చేశారు. గత నెలలో ఎన్ని డెలివరీలు జరిగాయి అని అడిగి తెలుసుకున్నారు డాక్టర్లు వైద్య సిబ్బంది రోజు వస్తున్నారా లేదా అని రిజిస్టర్ చెక్ చేశారు ఆసుపత్రికి వచ్చిన పేషంట్లతో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన రోగులను డాక్టర్లు ఎలా చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు నర్సులు కాంపౌండ్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి: వైద్యాధికారిని డాక్టర్ వాణి




**నాగర్ కర్నూల్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని , హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారిణి డాక్టర్ వాణి అన్నారు.శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహంలో హాస్టల్వెల్ఫేర్ ఆఫీసర్ పి.తరంగిణి ఆద్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాదుల బారిన పడకుండా విద్యార్దులు హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించకుంటే అనారోగ్యం బారిన పడతారని అన్నారు. రోజురోజుకు ఎండలు పెరిగిపోతుండడంతో వడదెబ్బకు గురయ్యే ఆస్కారం ఉందని విద్యార్థులు మంచినీటిని ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. ఒంటిపూట బడులు ప్రారంభమైన తర్వాత అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం బయటకు వెళ్లకూడదని తెలిపారు కార్యక్రమంలో డాక్టర్ సాయి శ్రీ,హెల్త్ అసిస్టెంట్ కవిత,ఆశావర్కర్లు రేణుక, కమరున్నీస ,మహేశ్వరి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కుమ్మర మొల్లమాంబ జయంతి వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి మార్చి 13 (ప్రజాబలం)** శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో తొలి తెలుగు మహిళా కవయిత్రి, కుమ్మర ఆడపడుచు శ్రీ కుమ్మర మొల్లమాంబ 586 జయంతి ని ఘనంగా ఖమ్మం లో నిర్వహించడం జరిగింది, కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు మొల్లమంబ విగ్రహం కి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించినారు రామాయణాన్ని సామాన్యులకు అర్థమయ్యేలా అచ్చ తెలుగులో రచించిన గొప్ప ధన్యజీవి అని, మొల్లమంబ జీవిత చరిత్ర గురించి ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు మాట్లాడటం జరిగింది. గౌరవ అధ్యక్షులు చిలువేరు జనార్దన్ జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల సైదులు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్ బీసీ ఉద్యోగ సంఘం అధ్యక్షులు యాదల నాగేశ్వరావు యువజన విభాగం అధ్యక్షులు దరిపల్లి వీరబాబు ఖమ్మం టౌన్ కోశాధికారి బాడిశ హరీష్ మల్లెల వీరబాబు నీలకంఠం రామారావు చలిగంటి బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు



## గ్రేటర్ లో పన్నుల్లో భారీ రాయితీలు

హైదరాబాద్ మార్చి 13, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం బంపర్ ఆఫర్ ప్రకటించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పెండింగ్లో ఉన్న ఆస్తి పన్ను బకాయిలపై ఏకంగా 90 శాతం వడ్డీ మాఫీ చేస్తూ వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని ప్రకటించింది. పాత బకాయిల మీద పేరుకుపోయిన భారీ వడ్డీ భారాన్ని తగ్గించుకోవడానికి ఇది నగరావాసులకు ఒక సువర్ణావకాశం. ఈ ప్రయోజనాన్ని పొందాలనుకునే వారు మార్చి 31, 2026 లోపు తమ బకాయిలను చెల్లించాల్సి ఉంటుంది.పన్ను చెల్లింపుదారులు తమ సౌలభ్యం మేరకు వివిధ మార్గాల్లో ఈ నగదును చెల్లించవచ్చు. జీహెచ్ఎంసీ అధికారిక వెబ్సైట్ , మొబైల్ యాప్ల ద్వారా ఆన్లైన్లో సులభంగా చెల్లింపులు చేయవచ్చు. ఇవే కాకుండా, నేరుగా మీ-సేవా కేంద్రాలు , సిటిజన్ సర్వీస్ సెంటర్లకు వెళ్లి కూడా బకాయిలు చెల్లించి ఈ 90 శాతం వడ్డీ రాయితీని పొందవచ్చని అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా దీర్ఘకాలంగా పన్ను చెల్లించని వారికి వడ్డీ అసలు కంటే ఎక్కువగా పెరిగిపోయిన సందర్భాల్లో ఈ ఓటీఎస్ పథకం పెద్ద ఊరటనిస్తుంది. ప్రభుత్వం నిర్దేశించిన ఈ గడువు ముగిసిన తర్వాత మళ్లీ ఇటువంటి రాయితీలు ఉండకపోవచ్చని, కాబట్టి జాప్యం చేయకుండా త్వరితగతిన పన్ను కట్టాలని అధికారులు సూచిస్తున్నారు. సకాలంలో పన్నులు చెల్లించడం ద్వారా నగర ప్రజలు తమ బాధ్యతను నెరవేర్చడమే కాకుండా, నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతున్నారు.నగరంలో రోడ్ల నిర్మాణం, పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి మౌలిక సదుపాయాలన్నీ ప్రజలు కట్టే పన్నుల ద్వారానే సాధ్యమవుతాయి. అందుకే సకాలంలో ఆస్తి పన్ను చెల్లించండి.. మన నగరాభివృద్ధికి తోడ్పడండి అనే నినాదంతో ప్రభుత్వం ఈ ప్రచారాన్ని చేపట్టింది. ఈ ప్రత్యేక రాయితీని వినియోగించుకుని పన్ను బకాయిల చిక్కుల నుంచి బయటపడాలని జీహెచ్ఎంసీ కమిషనర్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గ్యాస్ సరఫరాపై అపోహలు వద్దు.

ఎలాంటి భయాందోళనకు గురి కావొద్దు.
బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు.
అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు.
చర్యలు కఠినంగా ఉంటాయి.
జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చెయండి.
రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.







**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి 13 03 2026**గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని, గ్యాస్ సరఫరా పై అపోహలు నమ్మవద్దని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

గ్యాస్ సిలిండర్ల పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతోటే ఈ దుస్థితి ఏర్పడిందని,

గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు, విద్యా సంస్థలతో పాటు ప్రభుత్వ సంస్థలకు,ఆశ్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ పర్యవేక్షణ జరుగుతుందని మంత్రి తెలిపారు.

అమెరికా-ఇరాన్ కు మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.

సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు.

ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు.

ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు.

అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.

తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.

ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు.

పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి , గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.

అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని, గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలకు అవసరమైన మేరకు స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలను కోరారు. అలాగే జిల్లాలో రైతులకు సరిపడిన సాగునీరు అందుబాటులో ఉందని చెప్పారు.

అసత్య ప్రచారాలను ఆసరాగా చేసుకుని బ్లాక్ మార్కెటింగ్ చేసిన సిలిండర్లను ఉద్దేశపూర్వకంగా బ్లాక్ చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, డి సి ఎస్ ఓ ఫైజల్ హుస్సేన్, ఇరిగేషన్ ఈ ఈ అప్పలనాయుడు, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచలింగాల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 13(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పంచలింగాల్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్నిఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించడం జరిగింది. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు అధ్యక్షతన ఏర్పాటు చేసినటువంటి సమావేశానికి ముఖ్య అతిథిగా గౌరవ మండల విద్యాధికారి బి. అశోక్ హాజరై విద్యార్థులను ప్రశంసించి, వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేందర్, పాఠశాల ఉపాధ్యాయులు నవీన, మల్లేశం, బాలమణి, దివ్య టీచర్ మరియు ఏ ఏ పి సి చైర్మన్ జగదాంబ, సి ఆర్ పి మల్లేశం సార్ పాల్గొనడం జరిగింది.

# దర్శనానికి వచ్చే భక్తుల పట్ల మర్యాదగా ఉండాలి , ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

## పట్టణ ట్రాఫిక్ సీఐ మోడెం సురేష్




**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ – 13** దక్షిణ కాశీగా పేరుగాంచిన పట్టణంలోని తిప్పపూర్ బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్స్ యూనియన్ పాయింట్ వద్ద శుక్రవారం రోజున ఆటో డ్రైవర్లతో పట్టణ ట్రాఫిక్ సిఐ సురేష్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశం లో ప్రతీ ఆటో డ్రైవర్ వేములవాడ కు వచ్చే భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, వాహనానికి సంబంధించిన పత్రాలు అనగా రిజిస్ట్రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, ఫిట్నెస్, ఇతరత్రా పత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ఆటో డ్రైవర్స్ అందరూ యూనిఫాం వేసుకుని ఎల్లప్పుడూ జాగ్రత్తతో ఉంటూ యాక్సిడెంట్లు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఆటో డ్రైవర్ల అందరితో మోటారు వాహన చట్టంలోని నియమాలను పాటించేటట్లు, భక్తుల యెడల క్రమశిక్షణతో, మర్యాదగా ఉండేటట్టు దాదాపు రెండు వందల మంది ఆటో డ్రైవర్ల తో పట్టణ సీఐ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, యూనియన్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ లోభాగంగా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ.



**ప్రజాబలం ప్రతినిధి ( వేములవాడ రూరల్ మార్చి – 13)** వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లె, పోచెట్టిపల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపు మధు ఆధ్వర్యంలో "కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, వారికి అవసరమైన సహాయం అందించడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యక్రమం ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్[స్థానిక సంస్థలు]పి.చంద్రయ్య




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా మార్చి 13 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య అన్నారు.శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం, రామారావుపేట గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న కార్యక్రమాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు లతో కలిసి ఆకస్మికంగా సందర్శించి పనుల ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారం,అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి శుక్రవారం అన్ని గ్రామపంచాయతీలు ఖచ్చితంగా డ్రైడే నిర్వహించాలని,గ్రామంలో ప్రతిరోజు పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.అంతర్గత రహదారులు,మృగ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. త్రాగునీటి సరఫరాను పరిశీలించి, మోటార్లకు విద్యుత్ వినియోగాన్ని తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని,ప్రతి రోజు ఉదయశీ 2 గంటలు,సాయంత్రము 1 గంట అవసరం ఉన్న మేరకే బోర్లను వినియోగించాలని,విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని,ప్రతి నల్లాకు ఆన్-ఆఫ్ బిగించాలని గ్రామ సర్పంచ్,పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి సకాలంలో పనులు పూర్తిచేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందారం గ్రామ సర్పంచ్ ఫయాజుద్దీన్, పంచాయతీ కార్యదర్శులు ఎ.సుమన్,డి.రజిత, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# 2050 నాటికి భాగ్యనగరానికి 4 లక్షల కోట్ల ప్రణాళిక

హైదరాబాద్ మార్చి 13, హైదరాబాద్ నగరం రూపురేఖలు మార్చేందుకు హెచ్ఎండీఏ అనేక రకాల ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నగరంలో మెట్రోను భారీగా విస్తరించాలని భావిస్తోంది. నగరం నడిబొడ్డున మూసీ నదిపై భారీగా వంతెనలు నిర్మించనున్నట్లు తెలిపింది. ఇవే కాకుండా నగరంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, స్కైవాక్లు, రోడ్ల విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్లు, బ్రిడ్జిలు సహా సమగ్ర అభివృద్ధికి సంబంధించి ప్లాన్లు రెడీ చేస్తోంది.ప్రపంచంలోనే హైదరాబాద్ ఒక మహా నగరంగా అవతరిస్తోంది. గత 10 ఏళ్లలో హైదరాబాద్ రూపురేఖలే మారిపోయాయి. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు శరవేగంగా విస్తరించిన హైదరాబాద్ మహా నగరం.. మరింతగా వ్యాపిస్తోంది. ఈ నేపథ్యంలోనే దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా.. ప్రపంచ దేశాల నుంచి కూడా ప్రజలు ఇక్కడికి వచ్చి ఉద్యోగం, ఉపాధి, విద్య వంటి అవసరాల కోసం జీవిస్తున్నారు. ఈ క్రమంలోనే భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా ప్రభుత్వాలు.. హైదరాబాద్లో మౌలిక సదుపాయాలను కూడా అదే వేగంతో కల్పిస్తున్నాయి. అయినప్పటికీ నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ఈ నేపథ్యంలోనే రానున్న రోజుల్లో మరింత మంది ప్రజలు, వాహనాలు పెరిగిపోతాయనే అంచనాలతో ట్రాఫిక్ రద్దీని నిర్వహించేందుకు మౌలిక వసతులను సర్కార్ కల్పిస్తోంది.2050 నాటికి హైదరాబాద్ మహా నగరాన్ని ఏ విధంగా మార్చాలి అనే దానిపై హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ ( హెచ్ఎండీఏ ) సమగ్ర రవాణా వ్యవస్థపై కీలక ప్రణాళికను రెడీ చేసింది. 2050 నాటికి హైదరాబాద్ నగరంలో మెట్రో నెట్వర్కు ఏకంగా 556.6 కిలోమీటర్ల మేర విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం దాదాపు 70 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించి ఉండగా.. రెండో విడతలో భాగంగా మరో 150 కిలోమీటర్ల వరకు విస్తరించేందుకు అనుమతులు లభించాయి.ఇక మల్టీ మోడల్ ట్రాన్స్పోర్టు సిస్టమ్ (ఎంఎంటీఎస్) నెట్వర్కు 336.4 కిలోమీటర్ల వరకు పెంచాలని హెచ్ఎండీఏ చర్యలు చేపట్టింది. ఇక హైదరాబాద్ నగరంలో రోడ్ల నెట్వర్కు 19,352 కిలోమీటర్లకు విస్తరించాలని భావిస్తోంది. అదే సమయంలో నగరంలో కొత్తగా 120 ఫుట్ ఓవర్ బ్రిడ్జు, స్కైవాక్ల నిర్మాణానికి హెచ్ఎండీఏ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

# ఖమ్మం లో మాంగళ్య షాపింగ్ మాల్

# 30వ శాఖ ఘన ప్రారంభం












**ఖమ్మం ప్రతినిధి మార్చి 13 (ప్రజాబలం)** ఖమ్మం 2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్ వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటింది ఈ క్రమంలో ఖమ్మం లో 30 వ శాఖను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ వస్త్ర వ్యాపార రంగంలో దశాబ్దాల అనుభవం తో నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ మూడు రాష్ట్రాల ప్రజలకు విశేష సేవలందిస్తున్న మాంగళ్య యాజమాన్యం పిఎన్ మూర్తి, కాసం నమఃశివాయ బ్రదర్స్ కలిసి కృష్ణార్జునుల లాగా వ్యాపారం చేస్తున్నా వారికి మా ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ త్వరలో తమిళనాడు రాష్ట్రంలో విస్తరించనున్నారని పేర్కొన్నారు, ఆ తర్వాత ప్రముఖ సినీ నటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై, దీప ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు

**రిబ్బన్ కటింగ్ అనంతరం నటి శ్రీలీల మాట్లాడుతూ**

ఖమ్మం ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుంది అని అన్నారు

మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం" అని తెలిపారు మా స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి, వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నాం" అని పేర్కొన్నారు మాంగళ్య షాపింగ్ మాల్‌లో మహిళలు పురుషులు, యువత, పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ మాల్ ప్రారంభంతో ఖమ్మం జిల్లా ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతంలోనే నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు కొనుగోలు చేయవచ్చు రూ.99 నుంచి ప్రారంభమై రూ.1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో పాటు, మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్ గా ప్రత్యేక గుర్తింపు పొందింది ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్ మాల్, రాబోయే రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లోనే 9--10 కొత్త ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్నట్లు డైరెక్టర్లు తెలిపారు దేశవ్యాప్తంగా వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన మాంగళ్య షాపింగ్ మాల్, పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ షాపింగ్ మాల్‌గా నిలుస్తోంది ఖమ్మం జిల్లా ప్రజలు తమ తమ శుభ కార్యక్రమం ఏది ఉన్న ఒకసారి మాంగళ్య షాపింగ్ మాల్ కు సకుటుంబ సపరివారంగా విచ్చేసి ఒక నూతన షాపింగ్ ఒరవడి సృష్టించాలని యాజమాన్యం తెలిపింది, ఈ కార్యక్రమంలో డైరక్టర్లు విశాల్, వరుణ్, కార్తిక్, అరుణ్, పనీత్, సాయి కృష్ణ పాల్గొన్నారు

## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా మార్చి 13 :** ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు,ఈ.ఆర్.ఓ.,ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణ సంబంధిత మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ... బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని,ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని,బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని,పెండింగ్ లో ఉన్న ఫారం 6,7,8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి-కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నామని,జిల్లాలో ఇప్పటి వరకు 61.6 శాతం మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు.బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు.ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా డూప్లికేట్ ఓట్ల తొలగింపుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఫారం 6,7,8 ద్వారా అందిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని,ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉపపాలనాధికారి చంద్రకళ,తహసీల్దార్లు,ఎన్నికల అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్ల నిల్వలు

## రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 13 :** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రంలో ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,పోలీస్ ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ,నీటిపారుదల, సంబంధిత శాఖల అధికారులతో ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు, సాగునీటి ప్రాజెక్టులలో నీటి నిల్వలు,రబీ పంటల సాగు, ధాన్యం కొనుగోలు కార్యచరణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అధికారులు ఆయిల్ కంపెనీలలో ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు.జిల్లా స్థాయిలో ఎల్ పి.జి డీలర్లతో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు.రాష్ట్రంలోని ప్రాజెక్టులలో సాగునీటికి, త్రాగునీటికి సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని,సక్రమంగా వినియోగించుకునేలా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. రబీ పంటల సాగులో భాగంగా వరి, మొక్కజొన్న,కూరగాయల పంటలు సాగు చేస్తున్నారని, ఈ క్రమంలో రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పంట మార్పిడి విధానంలో భాగంగా వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని,ఆ దిశగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు పంటల సాగుకు అవసరమైన మెలకువలను అందించి పంట దిగుబడి పెంపొందించేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఎల్ పి జి సిలిండర్లపై మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై జిల్లాల కలెక్టర్లు వెంటనే స్పందించాలని తెలిపారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోలుపై ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని,అవసరమైన గోనె సంచుల నిల్వలు, గోదాముల వివరాలు సమర్పించాలని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో శాఖల వారీగా చేపట్టే కార్యక్రమాలపై ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు.



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు అవసరానికి సరిపడా అందుబాటులో ఉన్నాయని, సిలిండర్ల డీలర్లతో సమావేశం నిర్వహించి బుకింగ్, నిల్వలపై సమీక్షిస్తున్నామని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామని, జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రబీ సీజన్ లో వరి, మొక్కజొన్న, కూరగాయల పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం ప్రాజెక్టులలో సాగునీటికి,త్రాగునీటికి సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రబీ పంటల ధాన్యం కొనుగోలు కొరకు ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నామని తెలి.ఈ కార్యక్రమంలో డి సి పి ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల ఎ సి పి ప్రకాష్, నీటిపారుదల శాఖ ఈ ఈ విష్ణు ప్రసాద్,వ్యవసాయ శాఖ అధికారి సురేఖ,పౌరసరఫలాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com